## ప్రశాంతంగా ముగిసిన ఎస్సై అభ్యర్థుల ప్రిలిమ్స్ రాత పరీక్ష



2లో...


# కరీంనగర్ వార్త



సోమవారం 08, ఆగష్టు 2022 16 పేజీలు




## మరింత మందికి
# ఆసరా

- పంద్రాగస్టు నుంచే కొత్త పింఛన్లు
- పెండింగ్ దరఖాస్తులకు మోక్షం
- సీఎం ప్రకటనతో లబ్దిదారుల్లో ఆనందం
- త్వరలోనే కొత్త రేషన్‌కార్డులు పంపిణీ

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** గత కొంతకాలంగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న లబ్దిదారులకు ముఖ్యమంత్రి కెసిఆర్ తీపి కబురు అందించారు. ఆగస్టు 15 నుంచి కొత్త పింఛన్లను మంజూరు చేస్తామని ప్రకటించడంతో లబ్దిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. కొత్తగా డయాలసిస్ పేషెంట్లకు సైతం పింఛన్ల ఇస్తామన్న ప్రకటనతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా నూతనంగా 28 వేల వరకు వివిధ రకాల పింఛన్ ధరఖాస్తుదారులకు లబ్ది చేకూరనుంది. అదే విధంగా వచ్చే దసరాకల్లా అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తోంది.

2వ పేజీలో...

## మతసామరస్యానికి వేదిక
# మొహర్రం



- పుణ్యం కలగాలంటూ ఉపవాసాలు
- సంప్రదాయంగా షర్బత్ రొట్టెల పంపిణీ

2 లో..

- తైమూర్ రాజు పాలనలో మన దేశంలో
- రేపు మొహరం సందర్భంగా గ్రామాల్లో ఊరేగింపులు

**రామగిరి-ప్రభాతవార్త:** ధర్మం కోసం పోరాడేటప్పుడు ప్రాణం గురించి ఆలోచించకూడదు. ఎలాంటి త్యాగానికైనా సిద్ధమవ్వాలి. ఎట్టి పరిస్థిల్లోనూ నమ్మిన ధర్మాన్ని వీడద్దు అంటూ మొహర్రం మాసం హితబోధ చేస్తుంది. ముస్లింలు విశ్వసించే హిజ్రీ క్యాలెండర్‌లోనూ నూతన సంవత్సర ఆరభంమాసమే మొహర్రం. ఇస్లాం మత ప్రధాన ప్రవక్త మహ్మద్ (హ)సల్లల్లాహు అలైవ (హ)సల్లం మనవడైన ఇమామె హుసేన్ ఆయన కుటుంబ సభ్యులు అనుచరులు ఈ నెలలోనే వీరమరణం పొందారని చరిత్ర చెబుబతోంది.

## స్వాతంత్ర్య పోరాటానికి
# ఊపిరినిచ్చిన ఖాదీ ఉద్యమం



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ఖాదీ.. స్వతంత్ర్య ఉద్యమానికి ఒక రకమైన ఊపిరినిచ్చిన నినాదమని, జాతీయ ఉద్యమానికి చేనేత పరిశ్రమకు విడదీయరాని బంధం ఉందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు.

16వ పేజీలో...

# దేశానికే ఆదర్శం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు

- రెసిడెన్షియల్ స్కూల్స్‌లో అద్భుతమైన ఫలితాలు
- జగిత్యాలలో రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రారంభం అభినందనీయం
- విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి
- ప్రభుత్వం కల్పిస్తున్న సౌకరాలు సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

2 లో..

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించిన సోషల్ వెల్ఫేర్ రెసిడన్షియల్ స్కూల్స్, కళాశాలలు దేశానికే ఆదర్శనమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.



# మతసామరస్యానికి వేదిక మొహర్రం



చరిత్ర నేపథ్యంలో ఇదీ: 61వ హిజ్రీ కాలంలో అప్పట్టి రాజు అమీర్ మౌలానా తన కుమారుడు యజీద్‌కు వారసత్వంగా రాజాధికారాన్ని కట్టబెట్టారని. దీనిని ఇమామె హుసెన్ వ్యతిరేఖించడాని. ఆ క్రమంలో ప్రజాభిప్రాయం మేరకే రాజు ఎంపిక జరగాలని పట్టుబట్టారని. కానీ అందుకు భిన్నంగా వారసులకు రాజాధికారం అప్పగించడం ఇస్లాం మతానికి విరుద్ధమని పేర్కోంటూ ఆ విధానం రద్దు చేయాలంటాడు. దీంతో యజీద్ హుసేన్‌పై కక్ష పెంచుకుని అతన్ని నేటి ఇరాక్ ప్రాంతంలోని కర్బలా మైదానానికి రప్పించ్చి. తన బంధు మిత్రులు, అనుచరులు సుమారుగా 72 మందితో కలిసి అక్కడికి చేరుకున్న హుసేన్‌ను యజీద్ సైనికులు ఈ మైదానంలోనే నిర్బందించారని. వారికి కనీసం మంచినీరు కూడా దొరకకుండా కట్టడి చేశారని ఈ క్రమంలో పది రోజులపాటు జరిగిన యద్ధంలో చివరి రోజు హుసేన్, అతని కుటుంబ సభ్యులు, అనుచరులు వీరమరణం పొందారని చరిత్ర చెబుతోంది.

**మత సామరస్యానికి వేదిక మొహర్రం:** ఇప్పట్టీకి మొహర్రం సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో అషుర్ ఖానాల్లో పీర్లను ప్రతిష్ఠస్తారు. అషుర్ ఖానాలు లేని చోట్ల తాత్కాలికంగా పందిళ్ళు వేసి పీర్లను నిలుపుతారు. పీర్లకు దస్తీలు (పూర్వం బాష దట్టీలు) కట్టీ కుడుకలు, గాజులు, పువ్వులతో సంప్రదాయబద్ధంగా అంలకరిస్తారు. 10 రోజుల పాటు ముస్లింలతో పాటు హిందువులు సైతం భక్తి శ్రద్ధలతో ప్రార్ధనలు నిర్వహిస్తుంటారు. పీర్లను ప్రతిష్ఠించిన అషుర్ ఖానా ముందు గుండ్రంగా అలావా నిర్మించి, అందులో అగ్ని గుండాలు ఏర్పాటు చేసి చుట్లూరా తిరుగుతూ పాటలు పాడుతూ అసైతులా (పూర్వం బాష అసైదూలా) అంటూ ఆటలు ఆడతారు. సంతాప దినాలు ముగిసిన అనతరం పీర్లను గ్రామంలోని ప్రధాన వీధుల్లో మేళతాళాల మధ్య ఊరేగించి చెరువుల్లో నిమజంనం చేస్తారు. చాలా గ్రామాల్లో పీర్ల ఊరేగింపు వేడుకలు ఘనంగా జరుగుతాయి. ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా కుల మతాలకు అతీతంగా ముస్లింలు, హిందువులు కలిసి జరుపుకునే మొహర్రం పండుగ మత సామరస్యానికి ప్రతీకగా, మతసామరస్యానికి వేధిక మొహర్రం నిలుస్తోంది.

**ఇమామె హుసేన్ పుణ్యం కలగాలంటూ ఉపావాసాలు...:** ఇస్లాం మతం కోసం ప్రాణత్యాగం చేసిన ఇమామె హుసేన్ పుణ్యం కలగాలంటూ ముస్లింలు మొహర్రం మాసంలో 09, 10వ రోజుల్లో ఉపవాస దీక్షలు చేపడతారు. ఈ నెలను శోకమాసంగా భావించడం వల్ల చాలా మంది ముస్లింలు ఈ నెల ముస్లింలులో శుభకార్యాలు తలపెట్టారు. అదే విధంగా కొత్త దుస్తులు, వస్తువులు వంటివి కొనుగోలు చెయ్యరు. అలాగే మొహర్రం మాసంలో 09, 10వ రోజుల్లో ఉపవాస దీక్షలు చేపడతారు.

**ఇప్పట్టికి సంప్రదాయంగా షర్బత్ రొట్టెల పంపిణీ..:** కర్బలా మైదానంలో 10 రోజుల పాటు కనీసం మంచినీరు లేకుండా దప్పికతో అల్లాడిన పరిస్థితి ఎవరికి రాకూడదనేది ముస్లింల ముఖ్య ఉద్ధేశ్యం, దీనిని దృష్టిలో ఉంచుకొని మొహర్రం పండుగ రోజున నీళ్ల లేదా పాలల్లో బెల్లం, సోంపు కలిపి షర్బత్ (షరపత్)తయారుచేసి అందరికి పంచుతారు. అలాగే ఆకలితో ఎవరూ మృతిచెంద కూడదని చెప్పి గోదుమ పిండి, చక్కెర, ఎండు ఫలలాతో రొట్టెలను తయారుచేసి అందరికి పంచుతారు. కొన్ని చోట్ల పెరుగు అన్నం తయారు చేసి దానం చేస్తారు. ఇది ఇప్పట్టికి సంప్రదాయంగా కొనసాగుతోంది.

**తైమూర్ రాజు పాలనలో మన దేశంలో...:** మొగల్ చక్రవర్తులు మన దేశాన్ని పరిపాలించే క్రమంలో తైమూర్ రాజు కాలంలో ఆయన సైనికులు ప్రతి ఏటా మొహర్రం కోసం ఇరాక్ వెళ్లేవారట. అది గమనించిన ఆయన వ్యయ ప్రయాసలను తొలగించేందుకు గాను ఇక్కడే పీర్లను ప్రతిష్ఠించడం ప్రారభించారు. అప్పట్టి నుంచి అది క్రమంగా మన దేశంలో ఆచారంగా మారిపోయింది. దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు ముఖ్యంగా తెలంగాణా జిల్లాల్లో మొహర్రం వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. మొహర్రం సందర్భంగా హైద్రాబాద్ షియా తెగకు చెందిన ముస్లింలు సంతాప సూచకంగా రక్తం చిందిస్తారు.

**తెలుగు నాట ప్రసిద్ధి పీరుసాయిబు:** పదిరోజుల పాటు మొహరం వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహింస్తారు. అయ్యాతే పీరు ఊదు వెయ్యందే పీరు లేవదు, ఈ ఊదు వేసి పీరును లేపి ప్రతి ఇంటింటికి తిరుగుతూ వేడుకను కన్నులను పండువగా నిర్వహింస్తారు. ఊదు అంటే సాంబ్రాని పొగ అందుకే తెలుగునాట పీరుసాయిబు అని ప్రసిద్ధిగాయింది.

**రేపు మొహరం సందర్బంగా గ్రామాల్లో ఊరేగింపులు:** పదిరోజుల మొహరం పండుగ పదోరోజు రేపు మంగళవారం కావడంతో రామగిరి మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన పీర్లను హిందు ముస్లీంలకు, మతాలకు అతీతంగా ఎత్తుకొని గ్రామంలోని ప్రతి వీధుల్లో హసన్, హుస్సేన్‌ల వీర మరణంల గుర్తుగా పీర్లను ఊరేగింస్తూ, రక్తం కారేలా ఒళ్ళు కోసుకుంటూ ఇంటింటికి తిరుగుతారు దర్శనం కలిగిస్తారు, అంతే కాకుండా మతాలకు అతీతంగా వారు మొక్కులను చెల్లించుకొని పీర్లకు దస్తీలను(కొత్త వస్త్రాలను) కట్టి మొక్కులను చెల్లించుకుంటారు. ఇందులో ఓ.. ప్రత్యేకత కూడా ఉంది పిల్లలు లేని వారికి ఈ మొక్కుతో పిల్లలు కలుగుతారని ఇపట్టికీ మతాలకు అతీతంగా నమ్ముతారు.

### కులమతాలకు అతీతంగా అత్యంత భక్తిశ్రద్ధలతో మొహరం..
### ఎండి మంజూరు లొంక్కకేసారం సర్పంచ్



పుర్వం మహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ హుస్సేన్ శత్రువుల చేతిలో వీరమరణం పొందారని, ఆయనతో పాటు మరో 70 మందికిపైగా అమరులైయ్యారని, అపట్టి నుంచి రంజాన్, బక్రీద్‌లవలే ముస్లీంలు, (కులమతాలకు అతీతంగా) మొహరం (పీర్ల) పండుగను 10రోజుల పాటు అత్యంత భక్తిశద్ధలతో జరుపుకోవడంతో పాటు పదో రోజు హజ్రత్ ఇమాం హుస్సేన్ గుర్తుగా ప్రతిమలను ఊరేగించి సంతాపం ప్రకటించడం ఆనవాయితీగా వస్తుంది. మా లొంక్కకేసారం గ్రామంలోనే కాదు మా రామగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో కులమతాలకు అతీతంగా పెద్ద ఎత్తున భుక్తులు పాల్గోన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో మొహరం పీర్ల పండుగను జరుపుకోవడం ఆనవాయితిగా వస్తుంది లొంక్కకేసారం సర్పంచ్ ఎండి.మంజూరు.

# మరింత మందికి ఆసరా

మొదటి పేజీ తరువాయి

జిల్లాలో పించన్ల కోసం ఎదురుచూస్తున్న వేలాది మందికి ఈ ప్రకటన శుభవార్త. స్వాతంత్ర్య వజ్రోత్సవాల సంధర్భంగా కొత్త పించన్లను మంజూరు చేస్తున్నామని, ఆగస్టు 15 నుంచే వాటిని మంజూరు చేయనున్నట్లు సిఎం కెసిఆర్ ప్రకటించడంతో లబ్దిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. వీటితో పాటు డయాలసిస్ పేషెంట్లకు కూడా ఈ పించన్ల పథకాన్ని అమలు చేస్తామని సిఎం ప్రకటించారు. వాస్తవానికి కొత్త పించన్ల పంపిణీపై ప్రభుత్వం అనేక సార్లు హామీ ఇచ్చినా నెరవేర్చడంలో తీవ్ర జాప్యం చేస్తూ వచ్చింది. 2018 ఎన్నికల్లో 57 ఏళ్లు నిండిన వారికి వృద్దాప్య పించన్ మంజూరు చేస్తామని కూడా ప్రకటించింది. అయితే తాజాగా రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ సమస్యలపై దృష్టి సారించింది. ముందస్తు ఎన్నికల ఊహాగానాల నేపద్యంలో సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టిపెట్టి ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. అందులో భాగంగానే ఆగస్టు 15 నుంచి కొత్త పించన్లను మంజూరు చేవడుతున్నట్లు సిఎం ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 1,23, 041 మంది పించన్‌దారులు ఆసరా పథకం కింద లబ్దిపొందుతున్నారు. జిల్లాలోని కరీంనగర్ అర్బన్ తో పాటు 15 మండలాల నుంచి వివిధ రకాల పించన్ల కోసం ఇప్పటికే 13086 మంది ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అదే విధంగా 57 ఏళ్ల నిండిన వృద్దాప్య పించన్‌దారులు 14494 మంది ధరఖాస్తు చేసుకుని ఉన్నారు. సీఎం ప్రకటనతో మొత్తంగా జిల్లావ్యాప్తంగా దాదాపు 27580 మంది అర్హులైన వారికి పించన్ రూపంలో లబ్ధిచేకూరనుంది.

**కొత్త రేషన్ కార్డులపై కసరత్తు..:** మరో వైపు ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీపై కూడా కసరత్తు మొదలుపెట్టింది. కరీంనగర్ జిల్లాలో వేలాది మంది కొత్త రేషన్ కార్డులు, మార్పుల కోసం ధరఖాస్తు చేసుకున్నారు. వీరందరికీ దసరాకు ముందే రేషన్ కార్డులు అందజేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గత కొన్నేళ్లుగా ఆహారభద్రత కార్డుల కోసం లబ్దిదారులకు ఎదురుచూపులు తప్పలేదు. ధరఖాస్తుల పరిశీలనలో తీవ్ర జాప్యం జరిగింది. ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం లేదనే విమర్శలు వచ్చాయి. రేషన్‌కార్డులో సభ్యులుగా ఉన్న ఒక్కొక్కరికీ ఆరుకిలోల చొప్పున బియ్యం సరఫరా చేస్తున్నారు. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వీటికి త్వరలో మోక్షం కలగనుంది. కొత్తగా కార్డులు జారీ చేస్తామని గత ఎన్నికలకు ముందు ప్రభుత్వం ధరఖాస్తులు స్వీకరించింది. జిల్లాలో కరీంనగర్ అర్బన్‌తో పాటు 15 మండలాల్లో 34,293 మంది కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తు చేసుకున్నారు. అందులో 15114 మంది మాత్రమే అర్హులుగా అధికారులు గుర్తించారు. 831 ధరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. మిగిలినవి దాదాపు వివిధ దశల్లో గిర్దావర్లు, తహసీల్దార్లు, పౌరసరఫరాలశాఖ వద్ద 18,348 ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటన్నింటినీ పరిశీలించి కొత్త రేషన్‌కార్డులు త్వరలో ప్రభుత్వం ఇవ్వనుంది. ఈ ధరఖాస్తులన్నీ గతంలో స్వీకరించినవి కావడంతో ప్రభుత్వం అర్హులైన మిగతా వారికి కూడా మరో అవకాశం కల్పించే విషయం పరిశీలిస్తోంది.

# దేశానికే ఆదర్శం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు

మొదటి పేజీ తరువాయి

జగిత్యాల జిల్లా కేంద్రంలోని భవాణి నగర్‌లో తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్‌ఫేర్ రెసిడెన్సియల్ బాలికల జూనియర్ కళాశాలను అదవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంబించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మొదట రెసిడెన్సియల్ పాఠశాలలో పదవ తరగతి వరకు నిర్వహించాలని అనుకోని నేడు 280 వరకు ఇంటర్మీడియట్ వరకు పెంచడానికి సిద్దమయ్యామన్నారు. 30 డిగ్రీ కళాశాలలు ఒక్కసారి ఏర్పాటు చేయడం జరిగిందని డిగ్రీ పూర్తి అయ్యేవరకు విద్యను అందించడం గోప్ప విషయం అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లల్లో ఆత్మ విశ్వాసం ధైర్యం మెండుగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడైన ఇంత పెద్ద ఎత్తున గురుకులాలు ఏర్పాటు జరుగుతుందని అనుకున్నారా అన్నారు. ఒక్క సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో 1 లక్ష 30 మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం లాగానే 4 గురుకుల విభాగాల్లో ప్రతి సంవత్సరం 5 లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తారని అన్నారు. ఒక రాష్ట్ర ప్రగతి రాష్ట్రంలో ఉన్న విద్యా వ్యవస్థ, వారిని, తీర్చి దిద్దే విదానం వారిలో ఆత్మ విశాసం ప్రశ్నించే తత్వం ద్వారానే అన్నారు. కార్పోరేట్ ధీటుగా విద్య అందిస్తున్నాం ఒక్కొక్క విద్యార్థిపై దాదాపు 1 లక్ష వరకు ప్రభుత్వం కర్చు చేస్తున్నామని అన్నారు. ప్రయివేటు పాఠశాలలో దీటుగా విద్యా ను అందిస్తున్నామని స్వంత భవణాలు నిర్మింస్తున్నామని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదుకోవాలని, మంచి మార్కులు సాదించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యార్థులు అందరు వంద శాతం ఉత్తిర్ణత సాదించాలని టిచర్లకు దిశ నిర్దేశం చేశారు. జడ్పిచైర్మన్ దావ వసంత మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఈ పాఠశాలలు, కళాశాలలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎక్కువగా వినియోగించుకోవాని కష్ట పడి చదివి మంచి విద్యావంతులుగా ఉద్యోగులుగా ఎదుగాలన్నారు. జగిత్యాల, కోరుట్ల, చోప్పదంటి ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, విద్యాసాగర్ రావు, రవిశంకర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి విద్యార్థి చదువుకోవాని కుల మతాలకు అతితంగా సీఎం కేసీఆర్ అనేక రకాల పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. జిల్లా కలెక్టర్ రవి మాట్లాడుతూ ప్రభుత్వ నిబందనలు ప్రకారం ప్రతి విద్యార్థికి వసతులతో పాటు మంచి బోజనం, విద్యను అందించాలని ఉపాద్యయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద చూపాలని అన్నారు. చిన్నపుడే పిల్లలు చెప్పినది విని అధిశలోనే అలోచిస్తారని అందుకే చిన్నారుల ఉన్నతికి ఉపాద్యాయులే కిలక పాత్ర పోశిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లవ్వ తిరుమలయ్య, ఎఆర్‌సిఓ సూర్యప్రకాష్ రావు, ప్రిన్సీపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.







# కాశీపట్నం మండలం ఏర్పాటుకై గుంజపడుగులో ధూంధాం కార్యక్రమం

**- రోడ్డుపైన వంటావార్పుతో ఉద్యమం**

మంథని రూరల్ - ప్రభాతవార్త



గుంజపడుగు గ్రామాన్ని కాశీపట్నం మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గ్రామంలో జెఏసి ఆధ్వర్యంలో ధూంధాం కార్యక్రమంతో పాటు రోడ్డుపైన వంటావార్పు చేసి ప్రభుత్వానికి తమ డిమాండ్‌ను వినిపించేలా కార్యక్రమాన్ని చేపట్టారు. గుంజపడుగు మండల కేంద్రంగా మండలాన్ని ప్రకటించాలని డిమాండ్‌తో గత 8రోజుల నుండి చేస్తున్న ఉద్యమం 9వ రోజు ఆదివారం మరింత ఉధృతంగా చేపట్టారు. దీనిలో భాగంగా పలువురు కళాకారులతో ధూంధాం కార్యక్రమంతో పాటు రోడ్డుపైన వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. దీనితో దాదాపు రెండు గంటల పాటు రవాణా నిలిచిపోయింది. ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ గుంజపడుగును కాశీపట్నం మండలంగా ప్రకటించాలని ఇక్కడ మండలానికి కావల్సిన అన్నిరకాల వసతులు ఉన్నాయని గుంజపడుగు చుట్టుపక్కల గ్రామాలు దాదాపు 15వరకు గుంజపడుగు మండలంలో కలవటానికి సిద్దంగా ఉన్నాయని దీనిపైన ప్రభుత్వం పునరాలోచించి వెంటనే గుంజ పడుగును మండల కేంద్రంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు సర్పంచ్ కుంట రాజు, ఎంపిటిసి ఊదరి లక్ష్మి లచ్చయ్య, మాజీ సర్పంచ్‌లు కండె రమేశ్, ఊదరి ఓదెలు, మాజీ వైస్‌ఎంపిపి ఊదరి శంకర్, సింగిల్‌విండో డైరక్టర్ దేవళ్ల విజయ్‌కుమార్, మార్కెట కమిటీ డైరక్టర్ పెండెం రాజేశ్, అక్కపాక సంపత్, రేగళ్ల రాము, మిటుకు రామూర్తి, బొగె తిరుపతి, ఆకుల బానేష్‌తో పాటు పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## దుబాయ్‌లో గుండెపోటుతో ఆత్మనగర్ యువకుడి మృతి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని ఆత్మనగర్ గ్రామానికి చెందిన వెల్లుల్ల రాజ శేఖర్(42) అనే యువకుడు గుండెపోటుతో దుబాయి (అబుదాబి)లో మృతి చెందినట్లు సభ్యులకు దుబాయిలోని మిత్రులు సమాచారం అందించారు. వివరాళ్ళోకి వెళితే...శేఖర్ బ్రతుకు దెరువు నిమిత్తం అప్పు చేసి గత 11సం. క్రితం దుబాయి వెళ్ళి, అక్కడ అబుదాబి నేషనల్ హోటల్‌లో లేబర్‌గా చాలిచాలని వేతనంతో పని చేస్తున్నాడు. కాగా ఇటీవల డ్రైవర్‌గా విధుల్లోకి చేరిటనట్లు కుటుంబ సభ్యులకు తెలిపాడాని, ఇకనైనా కష్టాలు గట్టెక్కినట్లే అనుకోగానే కుటుంబ పెద్ద దిక్కు కొల్పోవడంతో శేఖర్ భార్య, కుమారుడు అజయ్, కూతురు పావని ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

## మంథని జేఎన్‌టీయూలో ప్రశాంతంగా ఎస్సై రాత పరీక్ష

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని మంథని జేఎన్‌టీయూ యూనివర్సిటీలో ఆదివారం ప్రశాంతంగా సబ్‌ఇన్స్‌పెక్టర్ పరీక్ష జరిగింది. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో గల మంథని జేఎన్‌టీయూ యూనివర్సిటీలో రెండు సెంటర్లో జరిగిన వ్రాత పరీక్షకు మొత్తం 1138 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, రెండు సెంటర్లో కలిపి మొత్తం 1033 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారని కళాశాల ప్రిన్స్‌పాల్ బి.విష్ణువర్థర్ తెలిపారు. కాగా ఈ సెంటర్ల నిర్వహణ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మంథని సీఐ గడిగొప్పు సతీష్, గోదావరిఖని సీఐ కూచన శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో రామగిరి, ముత్తారం, మంథని, కమాన్‌పూర్ ఎసైలు, ఏఎసైలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిసేబుల్స్, పాల్గోన్ని భారీ బందోబస్తును నిర్వహించారు.

## ఎల్‌ఒసి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆనారోగ్యంతో ప్రైవేట్ హస్పిటల్‌లో చికిత్స నిమిత్తం ఖర్చు కొరకు ఎల్‌ఒసి చెక్కులను ఆదివారం దరఖాస్తుదారులకు పంపిణీ చేశారు. కాగా రూ.10లక్షల 50వేల ఎల్‌ఒసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షకొండకు చెందిన సందీప్‌కు రెండు లక్షలు, రామలచ్చక్కపేటకు చెందిన లక్ష్మీనర్సయ్యకు రెండు లక్షలు, మేడిపల్లి గ్రామానికి చెందిన మామిడిపల్లి విజయ్‌కు ఒక లక్ష, రాఘవపేట గ్రామానికి చెందిన తోట నర్సయ్యకు రెండు లక్షలు, ముత్యంపేట గ్రామానికి చెందిన గౌరు సంజీవ్‌కు రూ.1లక్ష యాభైవేల ఎల్‌ఒసి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే వృద్ధాప్య పెన్షన్లు, గీత, బీడి కార్మిక పెన్షన్లు అలాగే ఈనెల 15నుండి మరో పదిలక్షల మందికి పెన్షన్లు 57సం.లు నిండిన వారికి నూతనంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి నాగేష్, సర్పంచ్‌లు నర్సయ్య, తిరుపతిరెడ్డి, తోట శ్రీనివాస్, తుకారం, బొల్లం కృష్ణవేణి గంగాధర్, పవన్‌లు పాల్గొన్నారు.

## జగ్గాసాగర్‌ను మండల కేంద్రంగా ప్రకటించాలని నిరసన

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని జగ్గాసాగర్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరుతూ కొండ స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం పలు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జగ్గాసాగర్ గ్రామానికి అనుకుని ఉన్న చుటుపక్కల గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అన్ని గ్రామా లకు అందుబాటులో ఉంటుందని జగ్గాసాగర్‌ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గాసాగర్, ఆత్మకూర్, ఆత్మనగర్, రామలచ్చక్కపేట, కెసిఆర్ తండా, అందుబొందుల తండా, ఎఎస్సార్ తండా, కొండ్రికర్ల గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దళిత బంధు లబ్ధితో అభివృద్ధి చెందాలి:ఎండి మంజూరు

రామగిరి-ప్రభాతవార్త



దళితబంధు పథకంలో అర్హులై లబ్ది పొందిన లబ్దిదారులు అభివృద్ధి చెందాలని లొంక్కకేసారం సర్పంచ్ ఎండి.మంజూరు ఆదివారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే మండలంలోని లొంక్కకేసారం గ్రామా పంచాయితీ కార్యలయం ఆవరణలో దళిత బంధు పథకంలో అర్హులై నలుగురు లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.3 లక్షల ప్రొసిండిగ్ కాఫీలను జిల్లా పరిషత్తు చైర్మెన్ పెట్ట మధుకర్ ఆదేశాలతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రతిష్ఠాత్మకంగా మన రాష్ట్రం చేపట్టిన పథకంను ప్రయోగత్మాకంగా మన రామగిరి మండలం లొంక్కకేసారంలో చేపట్టి నలుగురు గ్రామస్తులను ఎపిక చేసి ఆ లబ్దిదారులకు ప్రొసిండిగ్ కాఫీలను ఇవ్వడం ప్రభుత్వం నుంచి మంజూరు అవ్వగా లబ్దిదారులకు ఇవ్వడం ఆనందంగా ఉందని, ఉప సర్పంచ్ ఒజ్జ ఓదెలు, తెరాసా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి. ఆరిఫ్, నాయకులు మహేష్, సది, చంద్రయ్య, రాజయ్య, సతీష్, రాము, రాజబాబు, అధిక సంఖ్యాలో ఉన్నారు.

## చేనేత దినోత్సవం సందర్బంగా విద్యార్థులకు పోటీలు

రామగిరి-ప్రభాతవార్త

ఆదివారం చేనేత దినోత్సవంను పురస్కరించుకొని రామగిరి మండలంలోని పన్నూరు పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. వివరాల్లోకి వేళ్ళితే ఆదివారం జాతీయ చేనేత దినోత్సవంను పురస్కరించుకొని రామగిరి మండలంలోని పన్నూరు పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోని పిలల్లకు చేనేత వస్త్రాల ప్రముఖ్యతను తెలిపని సిబ్బంది అనతరం పిల్లలకు చేనేత వస్త్రాల ప్రముఖ్యతపై డ్రాయింగ్, వస్త్ర ప్రదర్శన, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రిన్స్‌పాల్, పాఠశాల సిబ్బందిలున్నారు.

## గంట వర్షానికి ఆగమైన మంథని పట్టణం

**- రోడ్లపైకి, ఇండ్లలోకి చేరిన డ్రైనేజీ నీరు**

మంథని - ప్రభాతవార్త




మంథని పట్టణ ప్రజలు గత 20రోజుల క్రితం వచ్చిన వరదల నష్టాన్ని కళ్లముందునుండి మరిచిపోక ముందే మరోసారి డ్రైనేజీల రూపంలో వర్షపు నీరు ఇండ్లలోకి చేరి ప్రజలు ఇబ్బందుల పాలైనారు. శనివారం సాయంత్రం దాదాపు ఒక గంటసేపు వర్షం దంచికొట్టడంతో పట్టణంలోని పలు వార్డులోని ఇండ్లు వర్షంనీరు డ్రైనేజీ నీటితో కలసి ఇండ్లలోకి చేరింది. పట్టణంలోని సత్యసాయి నగర్, శ్రీపాదచౌక్, దొంతుల వాడ, ఉసా మ్నపుర పద్మశాలివాడ, పాతబస్టాండ్ ఏరియా, మర్రివాడ, బస్టాండ్‌ప్రాంతం తదితర ప్రాంతాల్లో భారీ వర్షానికి డ్రైనేజీనుండి వెళ్లాల్సిన వర్షంపు నీరు నేరుగా ఇండ్లలోకి చొరబడింది. మంథని మున్సిపల్ అధికారులు తమ సిబ్బంది ద్వార డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శు భ్రం చేయించకపోవటంతోనే ఈ పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు స్పందించి పట్టణంలోని డ్రైనేజీలను శుభ్రపర్చి వర్షపునీరు నేరుగా వెళ్లిపోయే విధంగా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## మంథని మండలంలో ఎఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు పాదయాత్ర

**- ఏర్పాట్లు పూర్తి చేసిన కాంగ్రెస్ నాయకులు**

మంథని - ప్రభాతవార్త



భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించి 75సంవత్సరాలు అవుతున్న సందర్భంగా దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ప్రజలకు వివరించాటానికి గాను మంథని మండలంలో 9వ తేదీ నుండి ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు రూట్ మ్యాప్‌ను విడుదల చేశారు. ఈ నెల 9న ఉదయం 9గంటలకు మండలంలోని దుబ్బపల్లి గ్రామం నుండి పాదయాత్ర ప్రారంభం కాగా అక్కడి నుండి బెస్తపల్లి, చిల్లపల్లి, సిరిపురం పాదయాత్ర ఉంటుందని వారు తెలిపారు. అదేవిధంగా 10 వతేదిన గుంజపడుగు, ఉప్పట్ల గ్రామంలో 11వ తేదీన పోతారం, విలోచవరం గ్రామాల్లో 12వ తేదీన నాగారం, కన్నాల, మల్లెపల్లి గ్రామాల్లో, 13వ తేదీన మంథని, గంగాపురి గ్రామాల్లో, 14వ తేదీన కూచ్‌రాజ్‌పల్లి, శ్రీరాంనగర్, పుట్టపాక, సిద్దపల్లి అదేవిదంగా 15వ తేదీన సిద్దపల్లి నుండి నేరుగా పెద్దపల్లికి పాదయాత్ర ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. దీనికోసం మండల కాంగ్రెస్ నాయకులు గ్రామస్థాయిలో ఏర్పాట్లు పూర్తిచేశారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమీషనర్ సల్వాది సమ్మయ్య తెలిపారు. ఆదివారం మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ ఆదేశానుసారం ప్రతి ఆదివారం 10.10 గం.లకు మున్సిపల్ కమీషనర్ ఆదేశాలతో సానిటరి ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్ నాలుగో వార్డు పాల్గొని టైర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి కుండీలలో ఉన్న నీటిని తొలగించారు. అనంతరం కౌన్సిలర్ పురుషోత్తం మాట్లాడుతూ మన ఇంటిలో, పరిసరాల్లో ప్రతి ఆదివారం కుండీలలో, కూలర్స్‌లలో పాతబడిన టైర్లలో కొబ్బరిచిప్పల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. నీరు నిల్వ ఉన్నట్లయితే లార్వా తయారై దోమలు వ్యాప్తి చెంది రోగాలు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకున్నట్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ముజిబ్, ధర్మేంధర్, పారిశుద్ధ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా చేనేత దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణంలోని మార్కండేయ ఆలయంలో పద్మశాలి పట్టణ సేవా సంఘం ఆధ్వర్యంలో చేనేత దినోత్సవం సందర్భంగా పలువురు చేనేత కార్మికులకు ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. కాగా చేనేత కార్మికులు రంగు గంగారాం నేత, మచ్చ ఆశోక్ నేతలను అలాగే జగిత్యాల జిల్లా గేజెటెడ్ సంఘా అధ్యక్షుడిగా ఎన్నికైన రాయికల్ కమీషనర్ గంగుల సంతోష్, పట్టణ విశ్రాంతి ఉద్యోగ సంఘ ఉపాధ్యక్షుడు దువ్వ నర్సయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘ పట్టణాధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆగష్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా ప్రధాని మోడీ ప్రకటించడం హర్షణీయమని తెలిపారు. మరమగ్గాల



కార్మికులకు, నేతన్నలకు , డైయింగ్, వార్పిన్, సైజింగ్ కార్మికులకు త్రిఫ్ట పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 18సం.లు నిండిన ప్రతి ఒక్కరికి రూ.2271 ప్రకటించడం ఎన్నదగిన విషయమని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేనేత భీమా పథకం ప్రవేశపెడదామని ప్రకటించడం సంతోష కరమని వస్త్రాలపై జిఎస్టి కేంద్ర ప్రభుత్వం తీసివేయాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేనేత బంధు పథకం ప్రవేశపెట్టి ప్రతి పద్మశాలి కుటుంబానికి రూ.10లక్షల నిధులు ఇచ్చి వ్యాపార రంగంలో పేద పద్మశాలి కుటుంబాలకు లబ్ది చేకూర్చి ఆదుకోవాలని పద్మశాలీలు కోరుకుంటు న్నారాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోరు తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘ కార్యదర్శి భీమనాతి సత్యం, సభ్యులు బేతు భాస్కర్, సాంబారి పభాకర్, గుంటుక అంజయ్య, జగదీశ్వర్, ఏనుగందుల హను మండ్లు, గంగాధర్, పోతు లక్ష్మణ్, గంగారాం, మధు సూదన్, రవీంధర్, గుజ్జెటి శ్రీనివాస్, వంగరి విజయేంద్ర, చిలువేరి ప్రసాద్, పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తోటి ఉద్యోగికి ఆర్థిక సహాయం

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని ఆదివారంపేట్ గ్రామంకు చెందిన లక్కాకుల శ్రీనివాస్‌కు (డ్రైవర్) తోటి ఉద్యోగులు ఆదివారం ఆర్థిక సహాయంను అందించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని ఆదివారంపేట్ గ్రామంకు చెందిన లక్కాకుల శ్రీనివాస్ సింగరేణిలో కాంట్రాక్టు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు అయ్యితే గత ఐదు నెలల క్రితం కిడ్ని సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నాడు, దీంతో ఆయనతో విధులు నిర్వహించిన కాంట్రాక్టు డ్రైవర్లు తోటి డ్రైవర్లు మిల్కురి శ్రీనివాస్, బల్లి శ్రీనివాస్ ముందుండి తోటి సూపర్‌వైజర్ల, కార్మికుల, తదితర అధికారుల వద్ద చందాలు సేకరించి రూ.67800 వేల రూపాయాలను జమచేసి ఆయనకు ఆదివారం అందజేసి తనకు అండగా ఉంటామని ధైర్యంనిచ్చి మానవత్వంను చాటుకున్నారు.

## పోన్నం పాదయాత్ర విజయవంతం చేయండీ అంతగిరి వినయ్

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుట మడలంకేంద్రంలో విలేకరుల సమా వేశంలో మానకోండూర్ నియెజకవర్గ యువజన కాంగ్రెస్ అద్యక్షుడు అంతగిరి వినయ్ క్మార్ మట్లడుత్ ఈ నెల 9 తారీకు మంగళ వారం నుండి ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ పటీష్టతకై మాజీ పార్లమెంటు సభ్యులు పోన్నం ప్రభాకర్ పాదయాత్ర కేంద్ర ప్రభుత్వం రాష్త్ర ప్రభుత్వల ప్రజావ్యతిరెక విదనాలకు నిరసనగా పోన్నం పాదయాత్ర గంబీరావు పేట పెద్దమ్మ గుడి నుండి ప్రారంభం అవుతుంది నియోజకవర్గంలో ని కాంగ్రెస్ పార్టి నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘల నాయకులు పాల్గోని విజయవంతం చేయలి అన్నారు

## బాధిత కుటుంబాలకు అండగా బీజేపీ

**-బీజేపీ జిల్లా కార్యదర్శి సురేందర్‌రావు**

కోనరావుపేట,ప్రభాతవార్త



బాధిత కుటుంబాలకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందనీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు అన్నారు.ఆదివారం కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో ఇటీవల మరణించిన ఎనగంటి దేవరాజు,శనివారం రాములుకు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి నిమిత్తం ఇరాక్ వెళ్లిన దేవరాజు నీటి కుంటలో పడి మృతి చెందడం బాధకరమన్నారు. వారి కుటుంబానికి చేయూతగా క్వింటాళ్ బియ్యం అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా శనిగరం రాములు ఆనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి కుటుంబానికి సైతం 50 కిలోల బియ్యం అందజేశామన్నారు. వారి కుటుంబాలకు తమ పార్టీ అండగా ఉంటుందన్నారు. వారి మృతికి నివాళులు ఆర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.ఆయన వెంట రామచంద్రం,నాగార్జున,శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లయ్య,పర్శరాములు,రమేష్, రాజేశం,రాములు,మల్లేశం, నాగరాజులు ఉన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

**-పల్లిమక్తలో రూ.32 వేల నగదు అందజేత**

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండల పల్లిమక్త గ్రామానికి చెందిన ఎనగంటి దేవరాజు ఇటీవల ఇరాక్‌లో మృతి చెందగా వారి కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు ఆర్థిక సాయం అందజేశారు. దేవరాజు ధర్మారంలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి 2008కు చెందిన బ్యాచ్ తోటి విద్యార్థులు రూ.32 వేల నగదును పోగు చేసి, మృతిని భార్య లక్ష్మికి అందజేశారు. ఇటీవల ఇరాక్‌లో దేవరాజు ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు చనిపోవడం బాధకరమన్నారు. స్నేహితుని కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని వారు పేర్కొన్నారు.

## దొంగను గుర్తించి పట్టిస్తే పారితోషికం

**- గోదావరిఖని టూటౌన్ సిఐ కూచన శ్రీనివాస రావు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



దొంగను గుర్తించి పట్టిస్తే పారితోషికం ఇస్తామని గోదావరిఖని టూటౌన్ సిఐ కూచన శ్రీనివాస్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి జనవరి 01న యైటింక్లయిన్ కాలనీలోని టి 2 క్వార్టర్స్ ఏరియాలో రాత్రి అనుమా నస్ప దంగా సంచ రించాడని ఆయన తెలిపారు. ఇతన్ని ఎవరైనా గుర్తిస్తే వెంటనే 9440795120, 9848291513, 9490864577 వీటిలో ఏదైనా నెంబర్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, అంతేగాకుండా సమాచారం ఇచ్చిన వారికి పారితోషికం కూడా ఉంటుందని తెలిపారు.

## అందరికీ సుపరిచితుడు శనిగరపు భరత్ హఠాన్మరణం

**- పలు వర్గాల శ్రద్ధాంజలి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



పట్టణంలో అందరికీ నోట్లో నాలుకలా ప్రతీ ఒక్కరితో సత్సంబంధాలతో ఉండే శనిగరపు భరత్ ఆదివారం తెల్లవారు జామున గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. ఆయన మృతి పట్ల పలు వర్గాల వారు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 58 సంవత్సరాల వయస్సు ఉండే భరత్ మున్సిపల్ కాంట్రాక్టర్‌గా జీవితం సాగిస్తున్నారు. ఆయన టిఆర్ఎస్ పార్టీ నాయకులు, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తాకు ప్రధాన అనుచరునిగా ఉంటారు. కోలేటి దామోదర్ కూడా భరత్‌ను మంచి మిత్రునిగా వ్యవహరిస్తారు. ఆయన హఠాన్మరణం పట్ల కోలేటి దామోదర్, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ కాంట్రాక్టు అసోసియేషన్, గోదావరిఖని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సంతాపం ప్రకటించారు.

## ఖనిలోని ఎస్‌డిఎల్‌సి స్టడీ సెంటర్‌ను యథావిధిగా కొనసాగించాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.




కాకతీయ యూనివర్శిటీ అనుబంధంగా గోదావరిఖనిలో నడుస్తున్న ఎస్‌డిఎల్‌సి స్టడీ సెంటర్‌ను తరలించే ఆలోచనను విరమించుకోవాలని సిపిఐ రామగుండం నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ ఢిల్లీలోని యూనివర్శిటీ గ్రాంట్ స కమీషనర్ చైర్మన్‌ను కలిసి కోరినట్లు తెలిపారు.గోదావరిఖని ప్రాంతంలోని డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న ఎస్‌డిఎల్‌సి ఈ ప్రాంతం నుంచి తొలగిస్తే ఈ ప్రాంత నిరుద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులు, సిబ్బంది అనేక రకాలుగా ఇబ్బందులు పడే అవకాశం ఉందని, దూర విద్య దూరం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. కేయూ దాదాపు 40 నుంచి 70 కిలోమీటర్ల దూరంలో ఉంది కాబట్టి గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని కేయూ విద్యార్థులు, నిరుద్యోగుల సౌకర్యార్థం శాతవాహన యూనివర్శిటీ డిస్టెన్స్ కోర్సులు వచ్చే వరకు చదువు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్శిటీలలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని యూజిసి అధికారులను కోరామని తెలిపారు.

## భాదిత కుటుంబాలకు ఆర్దిక సాయం అందించిన సర్పంచ్

**గోడిశెల జితెందర్ గౌడ్**

ప్రభాత వార్త ఇల్లంతకుంట

ఇల్లంతకుట మడలం వల్లంపట్ల గ్రామానికి చెందిన రాజారంగౌడ్ గల్ఫ్ లో గుండెపోటుతో మరణించగ తన భార్య దేవేంద్ర క్యాన్సర్‌తో గత ఐదు రోజుల క్రితం మరణించగ ఈ రోజు పెద్దలింగాపూర్ సర్పంచ్ గోడిశెల జితెందర్ గౌడ్ బాదిత కుటుంబాన్ని పరామర్శించి నేనున్నాను అని ధైర్యం చెప్పి5000 వెల రూపాయలు ఆర్ధిక సహయం చెసారు అనంతారం గ్రామనికి చెందిన ఓల్లాల అంజయ్య గౌడు ప్రమదవశాత్తు మరణించగ వారి కుటుంభానికి 5000 వెల రూపాయలు అర్దికసహయం అందిచారు శాసన



సభ్యులు రసమయి బాలకిషన్ తో మాట్లాడి ప్రభుత్వంనుండి వచ్చే పతకాలు అందేలా చూస్తానని హమీ ఇచ్చారు ఈకార్యక్రమంలో స్దానిక సర్పంచ్‌లు చల్ల నారాయణ కేతిరెడ్డి ఆనసూయ వెంకటనర్సింహరెడ్డి తెరస గ్రామశాఖ అధ్యక్షుడు శేఖర్ ఓల్లాల వెంకటెశం నర్సయ్య ఆకుల శ్రీను ఉత్కం పర్శరాం పాల్గోన్నారు

# రైతులు పిఎం కిసాన్ ఈ కేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలి

**- ఎఓ చిందం శ్రీకాంత్**

ముత్తారం, ప్రభాతవార్త:

మండలంలోని రైతులు పిఎం కిసాన్ ఈ కేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని ఎఓ చిందం శ్రీకాంత్ ఒక ప్రకటనలో సూచించారు. ఇప్పటి వరకు ఈ కేవేసి చేయించుకోని వారు ఈ నెల 14లోపు సమీప మీ సేవ కేంద్రంలో లేక, పోస్టాఫీసులో ఈ కేవైసి చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ ప్రక్రియతో ఆధార్‌తో మొబైల్ నెంబర్ అనుసంధానం జరుగుతుందని తెలిపారు. వచ్చే విడుతలో పిఎం కిసాన్‌కు సంబంధించి 2వేల రూపాయలు రైతుల అకౌంట్లలో జమా కావాలంటే తప్పనిసరిగా ఈ కేవైసి చేయించుకోవాలని సూచించారు.

## ఈ నెల 10న మండల సర్వసభ్య సమావేశం

**- మండల అభివృద్ధి అధికారి కలికోట శ్రీనివాస్**

ముత్తారం, ప్రభాతవార్త:

ఈ నెల 10న ముత్తారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి కలికోట శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ అధ్యక్షతన ఉదయం 11గంటలకు నిర్వహించే ఈ సర్వసభ్య సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన సూచించారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

**- పెద్దపల్లి డిసిపి రూపేష్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ప్రధాన ధ్యేయమని పెద్దపల్లి నూతన డిసిపి రూపేష్ అన్నారు. ఆదివారం డిసిపిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని ప్రజలు సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు ఏయాలని అన్నారు. ప్రజలతో మమేకమై పని చేసేందుకు తాము సిద్ధంగా ఎల్లప్పుడు ఉంటామని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతోపాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. బాధ్యతలు స్వీకరించిన డిసిపికి పెద్దపల్లి ఎ సిపిలు సారంగపాణి, గిరిప్రసాద్, సిఐలు ప్రదీప్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, అనిల్ కుమార్, ఎస్ఐలు రాజేష్, రాజవర్ధన్, మహేందర్, అశ్వినితోపాటు సిబ్బంది మొక్కలు అందించి స్వాగతం పలికారు.

## పాదయాత్రను విజయవంతం చేయాలి

వీణవంక, ప్రభాత వార్త:



కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఆగస్టు 9 నుండి 18 వరకు జరగబోయే పాదయాత్రలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో తన పాదయాత్ర విజయవంతం కావాలని, రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాదయాత్ర చేయడం ద్వారా జరుగుతుందని, పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఈ పాదయాత్రతో బలం చేకూరుతుందని మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకొని అందరూ గెలవాలని పాదయాత్ర చేయడం జరుగుతుందని అన్నారు. ఇటు రాష్ట్రంలో టిఆర్ఎస్, అటు దేశంలో బిజెపి రెండు పార్టీలు చేసే నిరంకుశ పాలన ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని కొనియాడుతూ ఈ పాదయాత్ర చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒడ్డపల్లి కొమురయ్య, చదువు జైపాల్ రెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి, గొంపుల గట్టయ్య, ఎండి. సలీం, కాటిపల్లి అజయ్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను పాదయాత్ర ద్వారా ఎండగడుతాం

**- మండలంలో కాంగ్రెస్ పాదయాత్ర - పాదయాత్రను జయప్రదం చేయండి**

**- జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం**

ముత్తారం, ప్రభాతవార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను పాదయాత్ర ద్వారా ఎండగడుతామని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ అన్నారు. ఆదివారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో నిర్వహించిన మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. గత 8 సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని అన్నారు. అటు దేశంలోని మోడీ సర్కారు, ఇటు రాష్ట్రంలోని కెసిఆర్ సర్కారులు ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నాయని అన్నారు. పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు విఫలం అయ్యాయని వారు విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరికొకరు తగ్గకుండా ధరలను పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నాయని అన్నారు. అంతేగాకుండా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అరిగోస పెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టేందుకే ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించ నున్నట్లు వారు తెలిపారు. ఈ నెల 9న రామక్రిష్ణాపూర్ నుంచి ఈపాదయాత్ర ప్రారంభమవుతుందని చెప్పారు. పాదయాత్రను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నరంజకమైన పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. రానున్నది కాంగ్రెస్ పాలనేనని, రాహుల్ గాంధీ నాయకత్వాన్ని గెలిపించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు ఎడవెన సంపత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్యాని శివ కుమార్, కాంగ్రెస్ నాయకులు అల్లం కుమారస్వామి, కొలిపాక శంకర్, రమేష్, మాట్ల రవి, గుడివెనక ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, దుండె రాజేందర్, బక్కతట్ల కుమార్, కోల విజయ్ గౌడ్‌తోపాటు పలువురున్నారు.

## ఆరోగ్య శ్రీ పథకం దండోరా ఉద్యమ ఫలితమే

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఆరోగ్య శ్రీ పథకం దండోరా ఉద్యమ ఫలితమేనని ఎంఎస్‌పి జిల్లా కో ఆర్డినేటర్ అంబాల రాజేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆరోగ్య శ్రీ సాధన దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ ఉద్యమ సమయంలో ప్రస్తుత అర్బన్‌వరంగల్ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామానికి చెందిన శోభన్ మరణించిన విషయాన్ని గుర్తు చేస్తూ ఈ పోరాటమే ఆరోగ్య శ్రీ పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్ నాయకులు బొంకూరి రమేష్, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు అంబాల నరేష్, నేరుమట్ల రామస్వామి, మాటూరి ఉపేందర్, పుల్లూరి మధు, కుక్క వెంకటస్వామి, వడ్డెపల్లి ఎల్లేష్, రామవేన రవీందర్, మాటూరి రత్నం, కాంపెల్లి రాజేశం, అక్కపాక హనుమయ్య, కుక్క వెంకటస్వామి తదితరులున్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న బొలెరా వాహనం పట్టివేత

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని ఇసుక డంపుల నుండి అదే గ్రామానికి చెందిన తీగల పరమేష్ ఆదివారం తన బొలెరా వాహనంలో అనుమతి లేని ఇసుక తరలి స్తుండగా సమాచారం అందుకున్న వీణవంక ఎస్ఐ శేఖర్ రెడ్డి పట్టుకుని వాహనంతో పాటు యాజమానిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఢిల్లీలో ఓబిసి జాతీయ మహాసభలో పాల్గొన్న జిల్లా నాయకులు

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



ఢిల్లీలోని తల్కటోర స్టేడియంలో ఆదివారం జరిగిన జాతీయ ఓబిసి మహాసభలో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు రాచమల్ల రాజు, దొగ్గలి శ్రీధర్‌లు పాల్గొన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిసి జనగణన బిల్లు ప్రవేశపెట్టాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. బిసి జనగణన చేపట్టి విద్యా, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో జనాభా దామాషా పద్ధతిన ప్రాతినిధ్యం దక్కాలని, 8న పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం తలపెట్టినట్లు తెలిపారు. సమావేశాల్లో రాష్ట్ర కార్యదర్శి జిఎస్ ఆనంద్, ఒరుగంటి భార్గవ్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గాజుల నాగరాజు, నాయకులు కొలపాక శ్రీనివాస్, అజయ్, వీరశంకర్ తదితరులున్నారు.

## గోపాల్‌రావుపేటలో చేనేత దినోత్సవ వేడుకలు

రామడుగు, ప్రభాతవార్త:



మండలం లోని గోపాల్ రావు పేటలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పద్మశాలి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కమలాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ మలి తొలిదశ ఉద్యమ నాయకులు కొండ లక్ష్మణ్ బాపూజీకి నివాళు లర్పించి చేనేత వృద్ధ కార్మికుడు వేముల బక్కయ్యను సన్మా నించారు. రాష్ట్ర జనాభాలో అధిక శాతం ఉన్న పద్మశాలీలను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత అలువాల విష్ణు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొలిపాక మల్లయ్య, సిరిపురం సత్తయ్య, మచ్చ లచ్చయ్య, నల్ల అంజయ్య, కొలిపాక మల్లయ్య, నాగరాజు, సత్యనారాయణ, రామచంద్ర బుదారపు కార్తీక్, పెంటి శంకర్, ఆంజనేయులు తదితరులున్నారు.

## గుండెపోటు వచ్చిన వారికి ప్రథమచికిత్స తప్పనిసరి

**బేసిక్ లైవ్ సేవింగ్ ట్రేనింగ్‌పై అవగాహన**

**డాక్టర్ బంగారు స్వామి**

కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:



గుండెపోటు వచ్చిన వారికి ప్రథమ చికిత్స తప్పనిసరి అని డాక్టర్ బంగారు స్వామి అన్నారు. ప్రథమ చికిత్సకు సంబంధించిన బేసిక్ లైవ్ సేవింగ్ ట్రేనింగ్‌పై నగరంలోని రెనీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ బంగారు స్వామి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వ్యక్తికి ప్రాణదానం చేయడం ఒక అదృష్టమని, ఈ శిక్షణ ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రెనీ ఆస్పత్రి సౌజన్యంతో సమాజ సేవకులు, పారామెడికల్ సిబ్బంది, పోలీసులు, పాఠశాల పిఈటీలు, అంబులెన్స్ డ్రైవర్లకు ఉచితంగా బేసిక్ లైవ్ సేవింగ్ ట్రేనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గుండె పోటు వచ్చిన వ్యక్తిని ఆస్పత్రికి చేర్చేవరకు ఈ ప్రథమ చికిత్స ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని, అయినప్పటికీ జీవితాన్ని సుందరంగా తీర్చిదిద్దుకోవడానికి కొంత సమయం కేటాయించాలన్నారు. గుండె ఆగిన వెంటనే ఛాతి పై చేతి నుంచి కృత్రిమ శ్వాసను అందించే నైపుణ్యాలను అందరూ నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ దీక్షిత్, డాక్టర్ కృష్ణారెడ్డి, లయన్ అరవింద్‌బాబు, రెనీ హాస్పిటల్ సిబ్బంది తదితరులున్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఓపెన్ ఫైట్ - క్లైమ్యాక్స్ ఎలా ఉంటుంది ?

### - అంతా కమిట్మెంట్ రాజకీయాలు ?

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఆర్ఎఫ్‌సిఎల్ సినిమాలో ఓపెన్ ఫైట్ తతంగం నడుస్తుంది. ప్రస్తుతం నడుస్తున్న ఎపిసోడ్ ఎనిమిది నెలల క్రితం జరగాల్సి ఉండాలి. రామగుండం ఎరువుల కర్మాగారంలో జరిగిన ఉద్యోగాల దందాలు నిజంగానే రోజుకు ఒక మలుపు తిరుగుతుంది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు నాయకుల పత్రిక ప్రకటనలు పరిశీలిస్తుంటే నిజా నిజాలు దాచి పెట్టాలనే వారే బయటకు కక్కేస్తున్నట్లు కనిపిస్తుంది. వాస్తవానికి 2020 మే , జూన్ నెల నుంచి ఈ కాంట్రాక్టు ఒప్పందం జరిగింది. ఆ తర్వాత ఈ కాంట్రాక్టు కార్మికుల నియామకం ప్రక్రియ మొదలైంది. వాస్తవానికి ఈ టెండర్ ఒప్పందం ప్రకారం 390 మంది కార్మికులు అవసరం ఉంటారు. ఇందులో షరతులను అధిగమించచి కార్మికులను నియమించారు. అందుకు సంబంధించిన గేట్ పాసులు పంపిణీ




చేశారు. ఇక ఉద్యోగాల నియామకం కాంట్రాక్టు కార్మికులు మాత్రమే అని చెప్పకుండా వారిని మోసం చేశారు. మీ ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయని, నెలసరి వేతనాలు కనీసం 25 నుంచి 40 వేల రూపాయల వరకు ఉంటుందని కార్మికులకు మసి బూసి మారేడు గాయ చేశారని కార్మికులు వాపోతున్నారు. ఈ దళారుల మాటలు నమ్మిన అమాయక నిరుద్యోగులు ఎవరికీ చెప్పకుండా ఎవరికి వారు అప్పులు చేసి ఉన్న బర్రెలు, గొర్రెలు అమ్ముకొని, అలాగే ఉన్న కొద్ది పాటి పొలాలను కూడా అమ్ముకొని ఈ అమాయక ప్రజలు నమ్మ కంతో వారికి డబ్బులు ఇచ్చారు. అయితే ఇందులో ఎంత వసూలు చేశారనేది ఇక ఒక లెక్క లేదు. చేసిన పనికి సరిగా నెల నెల జీతం ఉండదు. ఈ తతంగం అంతా అర్థం అయ్యాక ఇక మా డబ్బులు మాకు ఇవ్వండి అనే మాటకు వచ్చారు. అప్పుడు మరో ఆలోచనకు వచ్చారు. ఈ రకమంలోనే గోనే ప్రకాష్ రావు రంగ ప్రవేశం చేశారు. ఇక అప్పటి నుంచి ఈ సినిమా అనేక రకాలుగా మారుతుంది. ఇప్పుడు కొందరు మేము వసూలు చేశామని, ఈ వసూళ్లకు టిఆర్ఎస్ పార్టీకి సంబంధం లేదని ప్రకటించారు. తాజాగా వీరి ప్రకటన చర్చనీయాంశం అయ్యింది. ఇది ఏ మలుపులు తిరుగుతుందో అంతు పట్టడం లేదు. అసలు ఈ సినిమా ముగింపు ఎలా ఉంటుందో పలువురు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## గంగమ్మతల్లి బోనాల ఉత్సవాలు

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



గంగపుత్ర సంఘం ఆద్వర్యంలో ఆదివారం గంగమ్మతల్లి బోనాల ఉత్స వాలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. మంకమ్మతోట, రాంనగర్, శ్రీనగర్‌కాలనీ, తదితర ప్రాంతాల ఇంటింటి నుంచి బోనం తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం పట్టణ అధ్యక్షుడు పెద్దపల్లి దేవేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోసం అంజయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి నాగుల రాజారం, మూట రాంచందర్, పెద్దపల్లి సత్యనారాయణ, మర్రి బీమయ్య, గడప కోటేశ్, గడప నాగరాజు, గడప శ్రీకాంత్, గాండ్ల సుకన్య తదితరులున్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో జాతీయ చేనేత దినోత్స వాన్ని సంఘ జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు సంఘటితంగా ఉండి కుల అభ్యున్నతికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత పునరుద్దరణ కమిటీ అధ్యక్షుడు చెన్న విశ్వనాథం, రాష్ట్ర పద్మశాలీ సంఘ ఉపాధ్యక్షుడు గడ్డం మధు, పద్మశాలీ సంఘ కార్యదర్శి మనోమర్, నాయకులు సదుబత్తుల హరిప్రసాద్, ముల్క ప్రసాద్, జిందం లక్ష్మీనారాయణ, రాడం అశోక్, రాజగంగాధర్, రమేష్, నారాయణ, నవీన్, ప్రసాద్, రాం ప్రసాద్, శంకర్, సుధాకర్, వెంకటి, భూమేశ్వర్, గంగాధర్, శ్రీహరి, మహేష్, లక్ష్మీనారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజి మంజూరుకు టిఆర్ఎస్ శ్రేణులు సంబురాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్లకు మెడికల్ కాలేజి మంజూరు చేసినందుకు టిఆర్ఎస్ శ్రేణులు ఆదివారం అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు .ఈ సందర్భంగా టిఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు తోట అగయ్య మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాను ఎడ్యుకేషన్ గా హబ్‌గా మంత్రి కేటిఆర్ ప్రత్యేక చొరవతో మారిందని అన్నారు. ఉచిత వైద్యంతో పాటు వైద్య కళాశాల మంజూరు చేయడం ఎంతో సంతోషకరం అన్నారు. కార్మిక,దార్మిక క్షేత్రం విద్యా హబ్‌గా మరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, టిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు జిందం చక్రపాణి, గడ్డ నర్సయ్య, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గాజుల నారయణ, గుడూరి ప్రవిణ్, ఆకునూరి శంకరయ్య, బోల్లి రాంమెహన్, కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

## నేతన్న భీమాతో ఉపాధి అవకాశాలు కల్పించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



నేతన్న భీమాతో పాటు నేత కార్మికుడికి ఉపాధి అవకాశాలు కల్పించాలని మాజి ఎంపి కాంగ్రెస్ నాయకులు పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ మాజి ఎంపి పొన్నం ప్రభాకర్ సంజీవయ్య విగ్రహం నుండి పాదయాత్రగా నేతన్న విగ్రహం వరకు చేరుకోని నేతన్న విగ్రహాన్నికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా మాజి ఎంపి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నేతన్నలకు బతుకు ఉన్నప్పుడు ఉపాధి కల్పించే అవకాశాలు కల్పించాలని అన్నారు. కాకతీయ టెక్స్‌టైల్స్ పార్క్‌ను వరంగల్‌లో స్థాపించి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసినదానికి కోలమానం చేసుకుంటే సరిపోతుందని అన్నారు. నేతన్న బతుకులకు చిదురమైవిధంగా జిఎస్‌టి వేయడం జరిగిందన్నారు. చేనేత వర్గం ఎక్కువగా ఉండే ప్రాంతంలోని టెక్‌టైల్స్ పార్క్ మూతపడే విదంగా ఉందని అన్నారు. చనిపోయిన తరువాత కార్మికులకు భీమా సౌకార్యం ఇవ్వడం కాకుండా ఉపాధి రంగాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ కార్యాక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారయణ, పట్టణ అద్యక్షుడు సంగీతం శ్రీనివాస్, జలగం ప్రవిణ్, సంగీతం శ్రీనాథ్, అకునూరి బాల్‌రాజ్ నాయకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మొహర్రం వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో గత వారం రోజుల నుండి మొహర్రం వేడుకలు కొనసాగుతున్నాయి. పట్టణంలోని ఆనంద్ నగర్‌కు చెందిన యువకులు పెద్ద ఎత్తున పులి వేషాదారులు వేసి వార్డులో డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేశారు. పులివేషాదారుల నృత్యాలు చేయగా, పిల్ల, పెద్ద తేడా లేకుండా పెద్ద ఎత్తున వార్డులో సందడి చేశారు.

## రోడ్డు ప్రమాధంలో యువకుడి మృతి

### -నూనె సాయికుమార్(పెద్దరుపల్లి)

మానకొండూర్,ప్రభాతవార్త :



మానకొండూర్ మండలంలోని పెద్దరుపల్లి గ్రామానికి చెందిన నూనె సాయికుమార్(22)అనే యువకుడు రోడ్డు ప్రమాధంలో మృతి చెందినట్లు ఆదివారం మానకొండూరు ఎస్సై తిరుపతి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్దూరుపల్లి గ్రామానికి చెందిన నూనె సాయికుమార్ కరీంనగర్ లోని ఓ ఫర్నీచర్ షాప్‌లో పని ముగించుకొని అర్ధరాత్రి ఇంటికి తన బైక్‌పై వెళ్తుండగా, ఈదుల గట్టెపల్లి పెట్రోల్ బంక్ సమీపంలో కరీంనగర్,వరంగల్ ప్రధాన రహదారిపైసాయికుమార్ బైక్ ను గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి రాజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## మహిళలు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### -సర్పంచ్ రుద్రవరం లక్ష్మీ సాయికుమార్

మానకొండూర్,ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం మహిలలకు వివిధ రంగాలలో శిక్షణ తోపాటు ఉపాధి కల్పిస్తుందని, మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వెల్ది గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయి కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వెల్ది గ్రామంలో నూతనంగా బస్టాండ్‌చౌరస్తాలో అనుశ్రీ లేడీస్ బ్యూటీ పార్లర్ ను గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీ సాయికుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని ఆదివారం ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎల్ఎండీలో ఇటీవల మహిళలకు బ్యూటీషన్, టైలరింగ్ పై ఉచిత శిక్షణను అందించారు. గ్రామానికి చెందిన మహంకాళి కృష్ణవేణి(సోని)లేడీ బ్యూటీషన్, టైలరింగ్ పై శిక్షణ తీసుకొని, స్వయంగా గ్రామంలో ఉపాధి కోసం లేడీస్ బ్యూటీ పార్లర్, టైలరింగ్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. మహిళలు ప్రతిఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహంకాళి కృష్ణవేణి, అను, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## కెసిఆర్ కేటిఆర్ చిత్రపటానికి పాలబిషేకం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



నేతన్న భీమా పథకం అమలు చేసినందుకు కెసిఆర్ కేటిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన టిఆర్ఎస్ నాయకులు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్న భీమా ను అమలు చేయడం పట్ల హర్షం వక్త్యం చేశారు. దేశంలో వ్యవసాయ రంగంతో పాటు, చేనేత రంగం రెండ స్థానంలో ఉంటుందని అన్నారు. తెలంగాణలో రైతులకు రైతు భీమా,నేతన్నలకు నేతన్న భీమాను అమలు చేయడం జరిగిందన్నారు. మహాత్మగాంధి కలలను సాకారం చేసే దిశగా చేనేత రంగాన్ని ప్రొత్సహింస్తూ చేనేత వస్త్రాలను మనందరం విరివిరిగా వాడాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. నేతన కార్మికులకు 2016 పింఛాన్ అమలు చేయడం జరుగిందన్నారు. సిట్లు పంచుకోని సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, జడ్పి చైర్‌పర్సన్ న్యాలకోండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, చక్రపాణి, గుదూరి ప్రవిణ్, గడ్డం నర్సయ్య, ఆకునూరి శంకరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, బోల్లి రాంమెహన్, మాన్య రవి, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాల్లో అధికారులు తనిఖీలు చేపట్టాలి

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని పలు రేషన్ దుకాణాలలో డీలర్లు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు రేషన్ అందించే విషయంలో ప్రజలు మోసపోవద్దని ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా ఎత్తుకు పై ఎత్తు అన్నట్లుగా ఎదో ఒక రకంగా అమాయక పేద ప్రజలను కొందరు డీలర్లు తూకంలో మోసం చేస్తూనే ఉన్నారని, ఎలక్ట్రానిక్ కాంటాలను ఆన్లైన్ ట్యాగ్ చేసి దోపిడీని అరికట్టడానికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుంటే అదే ఎలక్ట్రిక్ కాంటాపై కాంటాకు రక్షణ పేరుతో గోనె సంచి వేసి దానిపైనే లబ్ధిదారుల సంచిలో రేషన్ బియ్యాన్ని తూకం వేయడంతో రక్షణకోసం వేసిన గోనె సంచి బరువు దాదాపు ఏడు వందల గ్రాముల అర కిలోకు పైగా ఉండడంతో ప్రతి లబ్ధిదారుడు మోసపోవాల్సి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి కొందరు డీలర్లు చేస్తున్న దోపిడీని అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం

చందుర్తి, ప్రభాతవార్త :



సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చందురి_్తలో టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. జిల్లాకు మెడికల్ కళాశాల రావడం అంటే చరిత్రలో లిఖించదగ్గ అంశమని, జిల్లాకు మంత్రి కేటిఆర్, నియోజకవర్గానికి ఎమ్మెల్యే రమేష్‌బాబు ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మెడికల్ కళాశాల మంజూరు పట్ల సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్, ఎమ్మెల్యే రమేష్‌బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరగోని రమేష్, రైతు సమన్వయ కమిటీ డైరెక్టర్ బొప్ప వెంకన్న, సనుగుల సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్, రామన్నపేట సర్పంచ్ దుమ్మ అంజయ్య, మర్రిగడ్డ ఎంపిటిసి దారం కావ్యశ్రీ బాల్‌రెడ్డి, ఎన్గల్ ఎంపిటిసి శ్రీలత ప్రసాద్, చందుర్తి ఫ్యాక్స్ డైరెక్టర్ రవి, యువజన విభాగం అధ్యక్షులు భూక్య గబ్బర్‌సింగ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము రమేష్, మార్త గంగన్న, మొకిలె శ్రీనివాస్, ఏరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత దినోత్సవ వేళ కార్మికులకు సన్మానం

చిగురుమామిడి, ప్రభాతవార్త



జాతీయ చేనేత దినోత్సవాన్ని ఆదివారం రోజున చిగురుమామిడి మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో నవాబుపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామానికి చెందిన సీనియర్ చేనేత కార్మికుడు బొడ్డు వెంకటేశంకు పూలమాలతో శాల్వా కప్పి సన్మానించారు. పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ సుద్దాల ప్రవీన్ మాట్లాడుతూ చేనేత, మరనేత కార్మికులందరికి అతి త్వరలో భీమా సదుపాయాన్ని భారతదేశంలో ఏ ప్రభుత్వం కూడా అందించని విధంగా నేతన్నలకు భీమా కేవలం తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అందించబోతుందని అన్నారు. అనంతరం గ్రామంలో మొహర్రాం పండుగ సందర్భంగా పీరీలకు దస్తీ కట్టారు. ఈ కార్యక్రమంలో గాగిరెడ్డిపల్లి సర్పంచ్ సన్నీల్ల వెంకటేశం, ఒగులాపూర్ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, నాయకులు మంకు శ్రీనివాస్‌రెడ్డి, అనుమాండ్ల సత్యనారాయణ, పిల్లి వేణు, బెజ్జంకి రాంబాబు, సంపత్, బాలయ్య, రాజు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ చైర్మన్‌గా నైనాల అజయ్

వెల్గటూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట గ్రామ శ్రీనాగపెల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ ఎన్నికలు గ్రామ సర ్పంచ్ కొమురయ్య ఎంపిటిసి స్వప్న జ్యోతి రాజు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. చైర్మన్‌గా నైనాల అజయ్, కోశాధికారిగా కుమ్మరి వెంకటేష్ గెలుపొందారు. వీరితో పాటు 30 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగేలా గ్రామస్తుల సమక్షంలో తీర్మాణం చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ అజయ్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో నన్ను గెలిపించిన ప్రతిఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూదరి రాజేందర్, భోగే రాజయ్య, గుడికందుల సత్యనారాయణ, తరాల చంద్రయ్య, గజేందర్‌రావు, రామచందర్‌రావు, నైనాల పెద్దయ్య, బక్కశెట్టి లచ్చయ్య, అన్నంనేని వెంకటేశ్వరరావు, కుమ్మరి లింగయ్య, బండారి తిరుపతి, కుమ్మరి దిలీప్, కల్లు నారాయణ, చందు, పిట్టల సంతోష్, తాళ్లపల్లి సత్యం, భోగే ప్రేమ్ సాగర్, గౌరు సతీష్, నిశాంత్‌రావు, నైనాల మల్లారెడ్డి, ఇమ్మడిశెట్టి నగేష్, నాగరాజు, రంజిత్, రాజేష్, తేజ, చిరంజీవి, భోగే శ్రీనివాస్, పులి ఎల్లయ్య, గుర్రం మధు, కండ్లే శ్రావణ్, గౌరు తిరుపతి, ఎటెం తిరుపతి, సత్యనారాయణరావు, ఎట్టం నర్సయ్య, బక ్కశెట్టి మహేష్, అలుగునూరి సత్యం, దమ్మ నల్గొండ, బక్కశెట్టి సచిన్, కికాల ఆదిత్య, కొత్తపల్లి లచ్చయ్య, దుంపేట సత్యం, కొత్తపల్లి రాజు, మొకెనపల్లి శంకరయ్య, మొకెనపలిల నర్సయ్య, చెట్టుపల్లి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త :



ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతిచెందిన సంఘటన గంభీరావుపేట మండలం గోరంటాలలో ఆది వారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముస్తఫానగర్‌కు చెందిన చక్రపాణి తన అత్తగారి గ్రామమైన గోరంటాలకు స్కూటీపై వస్తున్న క్రమంలో సాయిబాబా ఆలయం వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొనగా అక్కడికక్కడే మృతిచెందాడు.

## పద్మశాలీలు ఐక్యంగా ఉండి ముందుకు సాగాలి

### పద్మ హనుమయ్య ఫౌండేషనప్ వైస్ చైర్మన్ దాసి ఉష

ఎలిగేడు,ప్రభాతవార్త :



మెజార్జీ వర్గంఅ ఉన్న పద్మశాలీలు ఐక్యంగా ఉండి రాజ్యాధికారం దిశగా ఆలోచన చేయాలని పద్మా హనుమయ్య ఫౌండేషన్ వైస్ చైర్మన్ దాసరి ఉష అన్నారు. ఆదివారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎలిగేడు పద్మశాలి భవనం ఆవరణంలో చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో ఉరుకు పరుగుల జీవితంలో కుల వృత్తులకు ప్రాధాన్యత లేక పద్మశాలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దేశంలో ఒక కోటి 20 లక్షల మంది చేనేత కార్మికులు చేనేత పరిశ్రమలలో చాలీచాలని వేతనాలతో బ్రతుకులు వెల్లదీస్తున్నారని వస్త్రాలు రావడంతో కులవృత్తికి పద్మశాలీలు దూరమై కులవృత్తిని మరిచిపోయే పరిస్థితి వచ్చింది అన్నారు. మనమంతా ఐక్యంగా ఉండి సంఘంగా ఏర్పడి పద్మశాలీల సమస్యల కోసం ప్రభుత్వాలపై పోరాటం చేయాలన్నారు. 150 మంది చేనేత కార్మికులకు శాలువాలతో సన్మానించి ప్రశంసా పత్రాలతో పాటు నూతన చేనేత వస్త్రాలను అందజేశారు. పద్మశాలి జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి పద్మ హనుమయ్య ఫౌండేషన్ చైర్మన్ దాసరి అన్నమయ్య సర్పంచి బూర్ల సింధుజ, మండల అధ్యక్షుడు మామిడాల రమేష్, పద్మశాలి గ్రామ అధ్యక్షుడు బూర్ల వెంకట సత్యం, కోడూరి కైలాసం, రాజమౌళి, అదేప్ కుమార్, జూలపల్లి ఎలిగేడు గ్రామాల చేనేత మహిళా కార్మికులు పాల్గొన్నారు

## పొన్నం ప్రభాకర్‌గౌడ్ పాదయాత్ర విజయవంతం చేయాలి

చందుర్తి, ప్రభాతవార్త :



కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఈ నెల 9వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని చందుర్తి జడ్పీటిసి నాగం కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని మూడపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆజాదికా అమృత్ ఉత్సవాల్లో భాగంగా డెబ్బై ఐదు సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో కాంగ్రెస్ పార్టీ కృషిని స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగాలను దేశం కోసం దేశాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన సేవలను భావితరాలకు తెలిసేలా వివరిస్తూ, నిరంకుశ పాలనను ఎండగడుతూ, పెరిగిన నిత్యావసర ధరలపై ఈ రెండు ప్రభుత్వాలు చేస్తున్న కార్పోరేట్ దోపిడీని ప్రజాక్షేత్రంలో ప్రజలకు వివరిస్తూ స్థానిక సమస్యలపై పాలకులను నిలదీసేలా ప్రజలను చైతన్యపరచడానికి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, కిసాన్ సెల్ అధ్యక్షుడు బానాల రవీందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, నాయకులు పులి సత్యం, నీరటి ప్రసాద్, సిరిగిరి కాంతరావు, వట్టిమల్ల మోహన్, దామోదర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నరేష్, అనంతరెడ్డి, పోతరాజు ఈశ్వర్, చిలుక భూమేష్, వెంకటేశం, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన మాదాసు రాజు ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. రాజుతో కలిసి కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పదవతరగతి చదువుకున్న 2001 బ్యాచ్ విద్యార్థులు మృతుడు రాజు కుటుంబానికి ఆదివారం 25 వేల నగదు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోలి శ్రీనివాస్, ఈరవేన రవి, పల్కల దేవేందర్, మెట్టు మధు, గాదర్ల వెంకటరాజం, ఉల్లి సురేందన్, తిగుట్ల రవి, మాదాసు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి 22వేల ఆర్థిక సహాయం

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన మచ్చబూదమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో నిరుపేద కుటుంబం ఉండడానికి ఇల్లు లేని ఇద్దరు ఆడపిల్లల పరిస్థితిని మానవతా దృక్పథంతో ధూళికట్ట గ్రామ కమిటీ వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన 22 వేల రూపాయలను అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. నిరుపేద ఆడపిల్లలను ఆదుకోవడానికి దాతలు ముందుకు వచ్చి వీరి కుటుంబానికి ఆసరాగా నిలవాలని గ్రామస్థులు కోరుచున్నారు.

## ఘనంగా చేనేత కార్మికుల దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



చేనేత దినోత్సవం సందర్భంగా ఆర్నకొండ లోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు, పవర్‌లూమ్ కార్మికులకు సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో సంఘం అద్యక్షులు మచ్చ రమేష్, చిందం లక్ష్మినారాయణ, ఎనగందుల రాజేశం, దూస మురళి, దూస రవిందర్, బీమనాథుని చంద్రయ్య, దూస చిరంజీవి, సాదుల కనుకయ్య, ఎనగందుల లక్ష్మి నారాయణ, ఎనగందుల వెంకటేశం, దూస లక్ష్మణ్, మచ్చ సత్యనారాయణ, దూస శంకర్, దూస శ్రీనివాస్, ఎనగందుల అంజయ్య, ఎనగందుల మీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- రామగుండం నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్వతంత్ర భారత వజ్రోత్స వాలను ఘనంగా నిర్వహించేందుకు సహకారం అందించాలని రామగుండం నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కార్పొరేటర్లను, కో ఆప్షన్ సభ్యులను కోరారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అడుగడుగునా దేశ భక్తి భావన, స్వతంత్ర స్ఫూర్తిని ప్రజలందరిలో మేల్కొలిపేలా స్వతంత్ర భారత వజ్రోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని సిఎం కెసిఆర్ ఆదేశించారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం ఆగస్టు 8 నుంచి 22 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. నగరంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగిరిలా జెండాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దేశ ఔనత్యానికి చిహ్నమైన జాతీయ జెండాను అగౌరవ పరచకుండా ఫ్లాగ్ కోడ్ పాటించాలని అన్నారు. వందల ఏళ్ల బానిసత్వం నుంచి విముక్తి అయి 75 ఏళ్లు గడిచిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో స్వాతంత్ర సమరయోధులు, అమరుల సేవలను స్మరించుకోవాలని అన్నారు. ఈ మేరకు ఈ నెల 21న కౌన్సెల్‌లో ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమాలన్నింటిలో యావత్ రామగుండం నగర ప్రజానీకం ఉత్సాహంగా పాలు పంచుకొని విజయవంతం చేసేలా కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు ప్రోత్సహించాలని ఆయన కోరారు. కార్యక్రమాల షెడ్యూల్, కార్యక్రమ నిర్వహణకు ఏర్పాటు చేసిన బృందాల వివరాలను నగర పాలక సంస్థ కమీషనర్ బి.సుమన్ రావు వారికి వివరించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ మనోహర్, పలువురు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులున్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

- చేనేత బంధువును ప్రకటించాలని డిమాండ్
- నేత వస్త్రాలపై జీఎస్టీని కేంద్రం ఎత్తివేయాలి
- చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలి
- రాజీవ్ రహదారి గుండా చేనేత కార్మికుల ర్యాలీ
- పాద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి



**సుల్తానాబాద్,ప్రభాతవార్త :** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని గంధీనగర్ లో గల చేనేత సహకార సంఘం వద్ద పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి ఆధ్వర్యంలో చేనేత దినోత్సవ వేడుకలను కార్మికులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన పెద్దపల్లి మాజీ ఎంపీపీ, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి మాట్లాడుతూ చేనేత కులవృత్తులపై ఆధారపడి ఎంతోమంది పెద్దపల్లి జిల్లాలో ఉపాధి లేక కూలీ పనులు చేసుకుంటూ దుర్భరమైన జీవితం గడుపుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత సహకార సంఘాలను విస్మరిస్తోందని అన్నారు. చేనేత బీమా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ అయినప్పటికీ చనిపోయిన తర్వాత భీమా కంటే బ్రతికున్నప్పుడు నేత కార్మికులను ఆదుకొని దళితులకు ఇచ్చే విధంగా నేత కార్మకులకు సైతం చేనేత బంధు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్రం చేనేత వస్తువులపై జీఎస్టీని రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం చేనేత బంధును ప్రకటించి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. కార్మికుల వేతనాలు పెంచాలని కార్మికులందరికీ ప్రతినెల ఒక్కొక్కరికి 35కిలోల బియ్యం అందించాలని, నూలు ధర పెరిగింది గానీ బట్ట ధర పెరగలేదని తద్వారా సంఘాలు ఇబ్బందులకు గురవుతున్నాయని అన్నారు. చేనేత భీమాను 70సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. సుల్తానాబాద్ సహకార సంఘాన్ని అభివృద్ధి పరిచి కార్మికులకు ఉపాధి కల్పించాలని అధికారులకు, స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేకు విన్నవించినాగానీ ఇంతవరకు స్పందించడం లేదని ఆరోపించారు. సంఘానికి టెస్కో డబ్బులు వెంటవెంటనే అందించాలన్నారు. అనంతరం పద్మశాలి సంఘం నాయకులు, కార్మికులు కలిసి రాజీవ్ రహదారి గుండా స్థానిక చేనేత సహకార సంఘం వద్దకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులను మహిళా కార్మికులను చేనేత వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోసంఘం నాయకులు చీకట్ల మొండయ్య, సామల హరికృష్ణ, గుండ మురళి, ఆడెపు చంద్రమౌళి, గాదాసు రవి, పెగడ చందు, స్వంత్ర కుమార్, పర్శ రమేష్, ఆడెపు అంబదాస్, వల్స భాస్కర్, మెర్గు వెంకన్న, కొండ సత్తయ్య, చిప్ప భాస్కర్, పాపని మహేందర్, దాసరి రాములు, సిరిపురం అందజయ్య, సుంక చంద్రయ్య, గుండా రాజేశం, భోగ రమేష్, ఆడెపు వెంకటయ్య, గుండ లక్ష్మీ, భారతి, మహిళలు పాల్గొన్నారు.

## మూలవాగా... గోవా బీచా..!

- గోవాను తలపించే సెట్టింగ్‌లు....
- తెరాస నేతలు, మున్సిపల్ పాలకవర్గం మందు, విందు, చిందులు..
- అసహనం వ్యక్తం చేస్తున్న మేధావులు, ప్రజలు



వాగులో పార్టీలు చేసుకునేందుకు అనుమతులు ఉన్నాయా...?

**వేములవాడ, ప్రభాతవార్త:** అధికార పార్టీలో ఉన్నాము కదా ఏది చేసినా చెల్లుబాటు అవుతుందని ఆలోచనలో తెరాస నేతలు మున్సిపల్ పాలకవర్గం ఉంది. వేములవాడ వాగులో భారీ సెట్టింగులు ఏర్పాటు చేసుకుని చిందులు వేశారు. ఇప్పుడు వేములవాడ పట్టణంలో ఎక్కడ చూసినా మున్సిపల్ పాలకవర్గం, తెరాస నేతల విందు, చిందుల గురించే చర్చ జరుగుతోంది. వాగులో పార్టీపై సర్వత్రా భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవగా ఇప్పుడు ఇది పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది. శ్రావణం వస్తుందని ఆషాడంలో కౌన్సిలర్లందరికీ కుటుంబ సమేతంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పార్టీ ఇచ్చారు. కౌన్సిలర్లను సంతోషపెట్టేందుకు వినూత్న తరహాలో గోవా బీచ్‌లో ఉన్నట్లుగా వాగు మధ్యలో నీటి ప్రవాహం పక్కకు అబ్బురపరిచే ఏర్పాట్లు చేశారు. భారీ టెంట్లు, వర్షం, ఎండ తగలకుండా గొడుగు క్యాబిన్లు ప్రత్యేక వంటకాలు ఏర్పరిచి దావత్ ఇచ్చారు. తెరాస నాయకులు కౌన్సిలర్ల కుటుంబాలు ఏర్పాట్లను చూసి ఆశ్చర్యపోయినట్లు సమాచారం. మంచి వాతావరణం ఎక్కడో బీచ్‌లో ఉన్నట్లుగా అనుభూతి ఉండడంతో ఫుల్ ఎంజాయ్ చేశారు. నేతలంతా మద్యం కిక్కు ఫుల్లుగా ఎక్కిన తర్వాత నీళ్లలో ఆటలాడారు. పాలకవర్గాన్ని తనకు నచ్చిన నేతలను సంతృప్తి పరిచేందుకు చైర్‌పర్సన్ మంచి వాతావరణం ఎంచుకొని వారిని ఆహ్లాదంలో ముంచెత్తే ప్రయత్నం అయితే చేశారు. ఇంతవరకు బాగానే ఉంది. కానీ వీరి పార్టీ జరిగిన తీరుపై పట్టణంలో ఎక్కడ చూసినా అదే చర్చ జరుగుతోంది. ఓపెన్ ఏరియాలో మద్యం తాగేందుకు అనుమతులు లేవని ఎక్సైజ్, సివిల్ పోలీసులు ఎంతో మందిని అరెస్టు చేసిన దాఖలాలు ఉన్నాయి. అయితే అధికార పార్టీకి చెందిన వారు ఎంత చేసినా ఏది చేసినా ఎవరూ పట్టించుకునే దాఖలాలు ఉండవనే విషయం ఈ దావత్‌ను చూస్తే నిజమైంది. సామాన్య మానవులను అరెస్టు చేసి కేసులు బుక్ చేస్తారే తప్ప పవర్‌లో ఉన్న వారిని కనీసం ముట్టుకోరనేది దీన్ని చూస్తే అర్థం అవుతోంది. వాగు మధ్యలో నీటి ప్రవాహం ఉండగా అటువైపు వెళ్లకుండా ఎక్కడైనా నిషేదాజ్ఞలు ఉంటాయి. ఓవైపు భారీ వర్షాల మధ్య వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేస్తుండగా ఇలాంటి పార్టీలు జరగడం అది అధికార పార్టీ నేతలు చేసుకోవడం చర్చకు దారితీస్తోంది. మద్యం సేవించేందుకు విందులు, వినోదాలు చేసుకోవడానికి మామిడి తోటలో లేకుంటే గెస్ట్‌హౌస్‌లు, అటవీ ప్రాంతాలలో చేసుకుంటారు. లేదంటే దేవుళ్లకు మొక్కు మొక్కుకొని అక్కడే చెట్ల కింద దావత్ చేస్తారు. కానీ మున్సిపల్ పాలకవర్గం వాగులో చేసుకున్న దావత్ పై ప్రజలకు తెలియడంతో ఇదేదో బాగుంది చూడ్డానికి ఎంతో అందంగా కనబడుతుందని అనుకుంటున్నారు. ఇకనుండి వాగులో దావతులు చేసుకుంటే ఎంతో ఎంజాయ్‌గా ఉంటుందని మద్యం ప్రియులు, యువకులు చర్చించుకుంటున్నారు. ఒకవేళ అలాగే అయితే ఎంతోమంది వాగు చుట్టూ మద్యం ప్రియులు చేరి మద్యం తాగే పరిస్థితి నెలకొంటుంది. అలా అయితే పోలీసులు ఓపెన్ డ్రింక్, డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసులు నమోదు చేస్తారా అనే సందేహం అయితే నెలకొంది. అంత పెద్ద ఎత్తున చాలా మందితో విందులు వినోదాలు వాగులో చేసుకుంటే తప్పకుండా పోలీసులు చర్యలు తీసుకునే అవకాశం ఉంది. మరి మున్సిపల్ పాలకవర్గం, తెరాస నేతలు మద్యం అనుమతులు లేకుండా వినోదాలు జరిగిన పార్టీపై సివిల్, ఎక్సైజ్ పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోకపోవడం, అటువైపు వెళ్లకపోవడం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ప్రశాంతంగా ఎస్సై ప్రిలిమినరీ పరీక్ష

- పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ డీసీపీ



**తిమ్మాపూర్,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఎస్సై ఉద్యోగం నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జ్యోతిష్మతి, వాగేశ్వరి, శ్రీచైతన్య కళాశాలలలో ఉదయం పరీక్షలు నిర్వహించారు. మూడు పరీక్షా కేంద్రాలలో కలిపి ఉదయం 4,900అభ్యర్థులకు 4634మంది హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షలు 4,900అభ్యర్థులకు 4608హాజరైనట్లు ఎస్సై ప్రమోద్‌రెడ్డి తెలిపారు. పరీక్షా కేంద్రాలను అడిషనల్ డీపీసీ, రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు సందర్శించారు. పరీక్షా కేంద్రాలవద్ద 144సెక్షన్ అమలు చేశారు. ఎలాంటి అంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు కట్టుదిట్టంగా భద్రతను ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం పరీక్షలు ఉంటాయని సంభందిత అధికారులు తెలిపారు.

## కరాటే చాంఫియన్ షిప్‌లో బ్రోంజ్ సిల్వర్ మెడల్ సాధించిన చిన్నారులు



**ప్రభాత వార్త ఇల్లంతకుంట:** ప్రభాత వార్త ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సర్పంచ్ పల్లె నర్సింహారెడ్డి పెద్ద కూతురు పల్లె కోమల రెడ్డి ఈ రోజు హైదరాబాద్‌లో జరిగిన నెషనల్ కరాటే చాంఫియన్ షిప్ లో బ్రోంజ్ మెడల్ సాధించ్చింది చిన్న కూతురు ఆధ్యారెడ్డి సిల్వర్ మెడల్ సాధించినారు అనంతరం వారి పతకాలు అందజెసి వారిని వారి తండ్రి పల్లె నర్సింహారెడ్డిని మాస్టర్స్ భాను తేజలు అభినందించరు.

## అజాదీకా అమృత్ మహోత్సవ్

**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని కొత్త సురేష్ రైస్‌మిల్‌లో ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా రైస్ మిల్లుల సంఘం అధ్యక్షుడు మైలారపు లింబాద్రి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త సురేష్ ఆధ్వర్యంలో జాతీయ పతకాలను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోదీ, ముఖ్యమంత్రి కేసీఆర్‌ల పిలువు మేరకు ప్రతి ఇంటిపైనా, వ్యాపార స్థలాల్లో ఆగషుట 13, 14, 15వ తేదిల్లో భారతదేశ త్రివర్ణ పతకాన్ని ఎగురవేసి దేవభక్తిని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లలు అల్లాడి ప్రవీణ్, లింగ ఉదయ్‌కుమార్, కొత్త వాసు, రుద్ర రవి, శ్రీనివాస్, శంకర్, శ్రీకాంత్, రాధాకృష్ణ, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.



# భారతావని ఘన కీర్తిని చాటుకుందాం

**-మానకొండూర్ నియోజకవర్గంలో వజ్రోత్సవ ద్విసప్తాహం వేడుకలు అంబరాన్నంటాలి**

**-మానకొండూర్ శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్**



**తిమ్మాపూర్,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు సారధ్యంలో టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 75వ, స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం వేడుకలు అంబరాన్నంటేలా మానకొండూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్ ప్రజలకు, ప్రజాప్రతినిదులకు టీఆర్ఎస్ పార్టీశ్రేణులకు పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో ఆదివారం మద్యాహ్నం నియోజకవర్గంలోని ప్రజాప్రతనిధులు, టీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ఆయన కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో ఆయా శాఖల ఉద్యోగులు అగస్ట్ 8వ, తేదీ నుండి 22వరకు(పదిహేను రోజుల పాటు)నిర్వహించే కార్యక్రమాల రోజువారి షెడ్యూలును అనుసరించి కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. 75ఏళ్ల స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం కార్యక్రమ కమిటి మెంబర్ గా నియమించినందుకు సీఎం కేసీఆర్ కి రుణపడి ఉంటానని, ఈ అరుదైన అధృష్టం నాకు దక్కడం మానకొండూర్ నియోజకవర్గ ప్రజల ఆశిస్సులే నని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్ల పూర్తిఅవుతున్న సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు మహోనీయులు త్యాగాల ఫలాలు నేటి తరానికి అర్థం అయ్యేలా దేశభక్తిని పెంపొందించేలా రాష్ట్ర వ్యప్తంగా కార్యక్రమాలను రూపొందించే ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. గడప గడపకు, వాడవాడనా జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని క్రీడాపోటీలు వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు, కవి సమ్మేళనాలు, జాతీయ భావాలను రగిలించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను ఘనంగా జరుపుకోవాల్సిన భాద్యత దేశభక్తులమైన తెలంగాణలోని ప్రతి బిడ్డకు ఉందని, మనమంతా ఒక్కటై భారతావని, ఘనకీర్తిని చాటాల్సిన కర్తవ్యం ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే సరమయి వివరించారు.

**నిర్వహణ కమిటీ నియామకం...:** వజ్రోత్సవాల వేడుకల నిర్వహణ కోసం నియోజకవర్గానికి ప్రత్యేకంగా కమిటీని రసమయి బాలకిషన్ ఎమ్మెల్యే నియమించారు. క్రీడా పోటీల నిర్వహణ కోసం రాష్ట్ర ఇఫ్కో డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, శంకరపట్నం జడ్పిటీసీ లింగపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే దేశభక్తి, సాంస్కృతిక క్రాకర్స్ నిర్వహణ కోసం జడ్పిటీసీ సభ్యుడు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, క్యాంపు కార్యాలయంలో నిర్వహించే రక్తదాన శిభిరానికి ఇంచార్జీగా బెజ్జంకి మండలానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాసగుప్తాను ఎమ్మెల్యే రసమయి నియమించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సుడా చైర్మన్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, రాజన్నసిరిసిల్ల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, జడ్పిటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాడుగుల రవీందర్‌రెడ్డి, ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి, రాష్ట్ర ఇఫ్కో డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, శంకరపట్నం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాలకు చెందిన టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్, పాకల మహేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సెస్ డైరెక్టర్ గుడిసె ఐలయ్య, నాయకులు పాశం అశోక్‌రెడ్డి, దుండ్ర రాజయ్య, మాతంగి లక్ష్మణ్, శ్రీనివాస్‌గుప్తా, లింగాల లక్ష్మణ్, కడగండ్ల తిరుపతి, ఇలా శేఖర్ బాబులు పాల్గొన్నారు.

# పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి

**- 52 వ డివిజన్‌లో పర్యటించిన మేయర్ సునీల్‌రావు**



**కరీంనగర్ కార్పోరేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్ అభివృద్దిలో భాగంగా ఆదివారం నగరంలోని 52 డివిజన్ ముకరంపురలో మేయర్ వై.సునీల్‌రావు , కమిషనర్ సేవా ఇస్లావత్‌లు పర్యటించారు. స్థానిక కార్పోరేటర్ అఖిల్ ఫిరోజ్‌తో కలిసి నగర పాలక సంస్థ 19 లక్షల నిధులతో ఎస్ డబ్ల్యూ జీ డ్రైనేజీ నిర్మాణం అభివృద్ది పనులకు భూమి పూజ చేసి ప్రారంబించారు. అనంతరం నాణ్యతతో వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మేయర్ మాట్లాడుతూ కరీంనగర్‌లో 52వ డివిజన్ ముకరంపుర కరీంనగర్ ఏర్పడినప్పటి ప్రాంతం కావడంతో గతంలో నిర్మాణం చేసిన రోడ్లు, డ్రైనేజీలు శిథిలమై ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నట్లు తెలిపారు. దశలవారీగా రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేసి సమస్యలను పరిష్కరించేందుకు నగరపాలకసంస్థ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కలెక్టరేట్ ముందు ఉన్న ప్రెస్‌భవన్ రోడ్డు, సాయికృష్ణ థియేటర్ రోడ్డును స్మార్ట్‌సిటీలో చేర్చి నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. సాయికృష్ణ థియేటర్ వద్ద ప్రధాన డ్రైనేజీ పై త్వరలోనే స్లాబ్ నిర్మాణం చేసి ప్రజలకు సౌకర్యం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో డిఈ మసూద్ అలీ, ఏఈ గంగాధర్, డివిజన్‌కు చెందిన పెద్దలు అజీమ్, షౌకత్ తదితరులున్నారు.

# వర్షంలో రాత్రిపూట ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు

**- నిర్మాణ సామాగ్రి ట్రాక్టర్ ను పట్టుకున్న కౌన్సిలర్లు**

**- ట్రక్టర్ను ఎలా రిలీజ్ చేశారని కమీషనర్ను నిలదీస్తున్న కౌన్సిలర్లు**

**- సుల్తానాబాద్ లో రెచ్చిపోతున్న రియల్ ఎస్టేట్ మాఫియా**

**- పట్టించుకోని సంబంధిత అధికారులు**



**సుల్తానాబాద్,ప్రభాతవార్త :** పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండలం గతంలో మేజర్ గ్రామపంచాయితీ ఉన్నప్పుడే వ్యాపార పరంగా ఎంతో అభివృద్ధి చెందింది. అభివృద్ధిలో భాగంగా సుల్తానాబాదును మున్సిపాలిటీగా ఏర్పరచి పక్కనే ఉన్న రెండు గ్రామాలను కలిపి మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ అయినప్పటి నుండి సుల్తానాబాద్ ఇంకా వ్యాపారపరంగా అభివృద్ధి చెందుతూ ఇటు భూముల ధరలకు కూడా రెక్కలు వచ్చాయి. దీంతో పలువురు ప్రజా ప్రతినిధులు తమ కన్ను ప్రభుత్వ భూములపై పడింది. ఇటీవల సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మార్కండేయ కాలనీలో ప్రభుత్వ స్థలంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు శంఖుస్థాపన చేశారు. దీంతో అమాంతం చుట్టుపక్కల భూములకు డిమాండు పెరిగింది. కొందరు ప్రజాప్రతినిధుల కన్ను ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సమీపంలో పడగా పక్కనే వారికున్న భూములతో పాటు ప్రభుత్వ భూమిని కూడా కబ్జా చేసి రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతున్నారు. ఇటీవల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రక్కను స్థానిక ఓ ప్రజా ప్రతినిధి ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఎంచక్కా స్థలానికి చుట్టూ వాల్ గోడను రాత్రికి రాత్రే నిర్మాణం చేసేందుకు తరలిస్తున్న నిర్మాణ సామాగ్రి ట్రక్టర్ను పట్టుకొని స్థానిక మున్సిపల్ కమీషనర్‌కు సమాచారం అందించి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపడుతున్న కానీ అధికారులు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ స్థలం ఆక్రమించి నిర్మాణం చేపడుతున్న వ్యక్తికి అధికారులు, ఓ ప్రజాప్రతినిధి అండగా నిలుస్తున్నారని కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. కొన్ని లక్షల రూపాయలు కూడా చేతులు మారినట్లు పలువురు గుసగులలాడుతున్నారు. ట్రక్టర్లో నిర్మాణానికి తరలివెళుతున్న సామాగ్రిని పోలీస్ స్టేషన్‌ల్లో అప్పగించిన గాని ట్రక్టర్ను ఎలా రిలీజ్ చేశారని అధికార ప్రతిపక్ష కౌన్సిలర్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డిని నిలదీశారు. కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న కూడా అధికారులు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం కొసమెరుపు. ఇప్పటికైనా జిల్లా అధికారులు మున్సిపల్ అధికారులు స్పందించి కోట్లలో విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని అధికార, ప్రతిపక్ష కౌల్సిలర్లు సుల్తానాబాద్ ప్రజలు కోరుతున్నారు.

# ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** కొత్తపల్లి పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కెంచ శేఖర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్లు 10 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 1మే 2016 ఈ ఉజ్వల ఉచిత కనెక్షన్ ప్రవేశపెట్టారని, ఈ పథకం ప్రారంభించక ముందు 55 శాతం కుటుంబాలు ఈ దేశంలో వాడేవారని అన్నారు. ఈ పథకం యొక్క లక్ష్యం 5వేల కోట్ల కుటుంబాలకు చేర్చాలని, కేంద్ర ప్రభుత్వ యొక్క లక్ష్యం పెరుగుతున్న ప్రాధాన్యం, ప్రజల మనోభావాలు దృష్ట్యా దీని లక్ష్యాన్ని 2018లో 8వేల కోట్ల కుటుంబాలు లబ్ధి పొందారని తెలిపారు. దేశంలో పేద, షెడ్యూల్ కులాలకు, తెగ షెడ్యూల్ కులాలు, దేశంలో దారిద్యారేఖకు దిగువ ఉన్న ప్రతి కుటుంబానికి చేరే విధంగా ప్రవేశపెట్టారు. ఈ పతకం ద్వారా ఇప్పటి వరకు 10వేల కోట్ల కుటుంబాలు లబ్ధి పొందారు. కొత్తపల్లి పట్టణంలో ఇప్పటి వరకు రెండు వందల కుటుంబాలు లబ్ధి పొందారని, కొత్తపల్లి పట్టణ ప్రజలు ఈ ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ లబ్ధిదారులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గుడిపాక రాములు, బిజెపి జిల్లా కార్మిక విభాగ సెల్ కన్వీనర్ కారం రవి ప్రసాద్, జిల్లా దళిత మోర్చా కార్యదర్శి ఎర్రోళ్ళ ప్రదీప్, అధికార ప్రతినిధి ఎర్రోళ్ళ ప్రశాంత్, బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి ముత్తునూరి హరీష్, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మ్యాకల నరేష్, పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శులు కొప్పుల హరి ప్రసాద్, చింతల శ్రీనివాస్, బిజెపి ఉపాధ్యక్షులు గోపు మునిందర్ రెడ్డి, బిజెపి కార్యదర్శి మ్యాకల రాజు, ఓబిసి మోర్చా అధ్యక్షులు దూస సంతోష్, బిజెవైఎం అధ్యక్షులు మహేశని హరిబాబు, దళిత మోర్చా అధ్యక్షులు జెరిపోతుల మధు, కిషన్, మోర్చా అధ్యక్షులు చిట్కూరు శ్రీనివాస్, పేంటి రాజమౌళి, గుళ్ళపల్లి మల్లిఖార్జున్, పేంటి శ్రీను, కిషన్, మోర్చా ప్రధాన కార్యదర్శి మ్యాకల పోచమల్లు, బిజెవైఎం ఉపాధ్యక్షులు ఎడ్ల శ్రావణ్, బూత్ అధ్యక్షులు వేముల శివ, బైరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9న నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ మాజి ఎంపి పొన్నం ప్రభాకర్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజల సమస్యల పరిష్కరం కోసం నిర్వహించే ఈ నెల 9న పాదయాత్రను జిల్లా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మాజి ఎంపి పొన్న ప్రభాకర్ అన్నారు.అదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాజి ఎంపి ప్రొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 75వ వజ్రోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. అనాటి మొదటి ప్రదాని నెహ్రూ అనాటి పంచవర్ష ప్రణాళిక వల్లనే ఈ రోజు దేశాన్ని అబివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు.దేశంలో ప్రదాని మెడి ఈ దేశాన్ని అభివృద్ధి చేసినట్లు ప్రచారం చేసుకోవడం జరుగుతుందని అరోపించారు.దేశలతో పోటి పడి అబివృద్ధి చేస్తుంది అంటే రాజీవ్ గాంధి చేసిన కృషి అని అన్నారు.అదాని అంబానికి కొరకు ప్రదాని మోడి పనిచేస్తుందని అన్నారు.జిల్లాలకు ఎన్నో హామి ఇచ్చిన నేర వేర్చ లేదని అన్నారు . 14 మండలాలు,2 మున్సిపాలిటిలు ప్రజల సమస్యల కోరకు పాదయాత్రను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ముంపు గ్రామల సమస్యలు,నేతన్న సమస్యలు, విఆర్ఎలు,సెస్ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుక పోవడం జరుగుతుందని అన్నారు.పాదయాత్రకు కలిసి కట్టుగా రావాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అద్యక్షుడు నాగుల సత్యానారయణ, ఆకునూరి బాల్‌రాజ్,జిల్లా మహిళ అద్యక్షురాలు కాముని వనిత,సూర దేవరాజ్,సంగీతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయితీ కార్మికులు దశలవారీ పోరాటాలకు సిద్ధం కావాలి

## -- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్

జమ్మికుంట, ప్రభాత వార్త:
గ్రామపంచాయితీ కార్మికులు దశలవారీగా పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. ఆదివారం జమ్మికుంట సిఐటియు కార్యాలయంలో రావర్ల మల్లేశం అధ్యక్షతన తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా కమిటి సమావేశం నిర్వహించారు. ఈ యొక్క సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ... గ్రామ పంచాయితీల్లో పనిచేసే కార్మికులు అధిక పని ఒత్తిళ్లకు, బెదిరింపులకు వేధింపులకు గురి అవుతున్నారని, భద్రత లేని బ్రతుకులు వెళ్లదీస్తున్నారని, జీతాలు నెలనెలా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని దానికి తోడు ప్రజా ప్రతినిధుల వేదింపులు ఎక్కువ అవుతున్నాయని, వేధింపులకు గురిచేసే ప్రజా ప్రతినిధులపై ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి ప్రజా ప్రతినిధులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. వేతనాల పెరుగుదల, మల్టీ పర్పస్ విధానం రద్దు కోసం, ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్, పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యాల కోసం ఈనెల 10వ తేదిన జిల్లా వ్యాప్తంగా అన్ని ఎంపిడివో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు, అలాగే సెప్టెంబర్ ఒకటో తేదిన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వానున్నట్లు, సెప్టెంబర్ 4,5 తేదిలలో జిల్లా కలెక్టరేట్ల ముందు వంటవార్పు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అయినా ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఛలో హైదరాబాద్ పంచాయితీ రాజ్ కమీషనర్ ముట్టడించి మరో సమ్మె పోరాటానికి కార్మికులు వెనుకాడరని తెలిపారు. ఈ కార్యక్రమంలో శనిగరపు కొమురయ్య, పుల్లూరు రామస్వామి, వద్లూరి లక్ష్మినారాయణ, అంతడపుల భూమయ్య, ఆడెపు అరవింద్ తదితరులు పాల్గొన్నారు



# ఉద్యమకారుల సన్మానానికి పేర్లు నమోదు చేసుకోవాలి

## -- గుండేటి ఐలయ్య

ఓదెల, ప్రభాత వార్త:
ఆగస్టు 14న హైదరాబాద్‌లో జరిగే ఉద్యమకారుల సన్మానానికి పేర్లు నమోదు చేసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా ఇంచార్జీ గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు. ఆదివారం ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర ఐలయ్య యాదవ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆగస్టు 14 ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ అధ్యక్షతన తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మాన కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లాలోని ఉద్యమకారులకు ఘన సన్మాన కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లాలోని ఉద్యమకారులు అందరూ తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని, అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారుల డిక్లరేషన్‌ను ప్రకటించాలని, ఉద్యమకారులకు పెన్షన్, వడ్డీలేని రుణాలు, ఉచిత బస్ పాస్‌లు ఇవ్వాలని, ఆరోగ్య కార్డులు, సంక్షేమ పథకాలలో 20 శాతం వాటా కేటాయించాలని, తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని అన్నారు. జార్ఖండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని, రాజకీయ పార్టీలు ప్రాధాన్యతనివ్వాలని, తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుమ రాజేందర్, మటూరి రవి, పిట్టల రవి, బొగ్గ చేరాలు, మల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్‌కు వచ్చిన తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర టీవి థియేటర్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ కుర్మచలంను మాజీ మేయర్ సర్దార్ రఘువీర్ సింగ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాలతో సన్మానించి వారికి అభినందనలు తెలిపారు.



# కొత్తపల్లిలో 10వారాలు పరిశుభ్రత కార్యక్రమం

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:
మంత్రి కేటిఆర్ ఆదేశాల ప్రకారం 10 ఆదివారాలు 10 గంటలకు పది నిమిషాల కార్యక్రమాన్ని కొత్తపల్లి పట్టణంలో ఆదివారం నిర్వహించినట్లు మున్సిపల్ ఛైర్మన్ రుద్రరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పది వారాల పాటు ప్రతి ఆదివారం 10 గంటలకు 10 నిమిషాలు క్లినింగ్ ప్రోగ్రాం చేపట్టాలని నగరవాసులకు పిలుపునిచ్చారు. దోమలు చేరకుండా తమ ఇళ్లతో పాటు ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీరు ఎక్కువ నిల్వ ఉంటే దోమలు చేరే అవకాశముంటుందన్నారు. పట్టణంలో ఉన్న పలు వార్డులను సందర్శించి ఇళ్లలో ఉన్న కుండలలోని నిలిచిపోయి ఉన్న నీరును అలాగే పూల మొక్కల్లో ఉన్న చెత్తను సిబ్బందితో తొలగిస్తూ పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వేణుమాదవ్, ఏఈ ఆసిఫ్, స్థానిక కౌన్సిలర్లు, ఎస్. నాజియ బాబా, వేముల కవితా చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# నేతన్నలకు భీమా ప్రకటనపై కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మల్యాల, ప్రభాత వార్త:
రాష్ట్రంలో అర్హులైన చేనేత కార్మికులందరికి నేతన్న భీమా పథకం అమలుతో పాటు ఆగస్టు 15 నుండి 57 సంవత్సరాలు నిండిన వారందరికి ఆసరా పెన్షన్ అందిస్తామని సిఎం కేసీఆర్ ప్రకటన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మల్యాల మండల కేంద్రంలో సిఎం చిత్రపటానికి టిఆర్ఎస్ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, సర్పంచ్ సుదర్శన్, టిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, ఏఎంసి వైస్ ఛైర్మన్ శివ కుమార్, టిఆర్ఎస్వీ అధ్యక్షులు రాకేష్, నాయకులు తాటిపాముల రాజేందర్, ఆగంతం వంశీధర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు గోవర్ధన్, దూస దేవరాజం, పద్మశాలి సంఘ నాయకులు పాల్గొన్నారు.



# లియో క్లబ్ ఆధ్వర్యంలో ట్రీ ప్లాంటేషన్

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:
స్థానిక కొత్తపల్లి పట్టణంలో కొత్తపల్లి లియో క్లబ్ అధ్యక్షులు జేరిపోతుల వాసు ఆధ్వర్యంలో ఆదివారం ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రీజియన్ ఛైర్మన్ లయన్ నరేందర్, జోన్ ఛైర్మన్ లయన్ గుడిసె రాజు, మదర్ ఖాన్ హాజరై మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో లియో క్లబ్ ఆఫ్ కొత్తపల్లి హెచ్ సభ్యులు కవ్వంపల్లి రాజేంద్రప్రసాద్, జేరిపోతుల అరుణ్, వద్లూరి శివకృష్ణ, గొనె పవన్ కళ్యాణ్, పొన్నం రాహుల్, ఎర్రోళ్ల వెనెంక వినయ్, చందు, గుర్రం సాయి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

మల్యాల, ప్రభాత వార్త:
జాతీయ చేనేత దినోత్సవాన్ని ఆదివారం మల్యాల మండలంలో ఘనంగా నిర్వహించారు. భక్త మార్కండేయ ఆలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి మిట్టపల్లి విమల సుదర్శన్, సంఘం అధ్యక్షులు గోవర్ధన్ నేత కార్మికులకు ఘన సన్మానం చేశారు. ముత్యంపేట గ్రామంలో గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కేక్‌ను కత్తిరించి నేత కార్మికుడు బాల గంగయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట ఉప సర్పంచ్ కొండబత్తిని త్రినాథ్, సంఘ నాయకులు ముల్క మల్లయ్య, గడ్డం ప్రభాకర్, బాలే సంజీవ్, లక్ష్మినారాయణ, శ్రీనివాస్, వన్నటి మల్లేశం, మునిందర్, శేఖర్, వంశీ కృష్ణ, సతీష్, నవీన్, మనోజ్ భగవాన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# ఘనంగా కొలనూర్‌లో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:
ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు రత్నం ఆధ్వర్యంలో ఫ్రెండ్ షిప్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ నాయకులు ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంచి తన మిత్రులందరికి ఫ్రెండ్ షిప్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామా మణమ్మ శంకర్, మాజీ ఎంపిటిసి దొడ్డే శారద శంకర్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు రత్నం, బిఎస్‌పి పార్టీ జిల్లా నాయకులు సాతూరి అనిల్, అంబేద్కర్ సంఘం మండల నాయకులు రాజేందర్, ఉపేందర్, కనికిరెడ్డి సూరి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా కొలనూర్‌లో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:
ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు రత్నం ఆధ్వర్యంలో ఫ్రెండ్ షిప్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ నాయకులు ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంచి తన మిత్రులందరికి ఫ్రెండ్ షిప్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామా మణమ్మ శంకర్, మాజీ ఎంపిటిసి దొడ్డే శారద శంకర్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు రత్నం, బిఎస్‌పి పార్టీ జిల్లా నాయకులు సాతూరి అనిల్, అంబేద్కర్ సంఘం మండల నాయకులు రాజేందర్, ఉపేందర్, కనికిరెడ్డి సూరి తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్‌ను మున్సిపల్ చేసే ఆలోచనను విరమించుకోవాలి

**- కోల కృష్ణ**

**- మున్సిపల్ చేయడం వల్ల ఉపాధిహామీ పథకాన్ని ప్రజలు కోల్పోతారు**

**- కస్తూరి కార్తీక్‌రెడ్డి**

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలోని పోతుగల్ గ్రామంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ ఆధ్వర్యంలో ముస్తాబాద్‌లో పోతుగల్, మొర్రాయిపల్లె గ్రామాలను విలీనం చేసి ముస్తాబాద్‌ను మున్సిపాలిటీ చేస్తున్నారని అధికార పార్టీ నేతలే లీకులు ఇస్తున్నారని మున్సిపల్ చేసే ప్రక్రియను వ్యతిరేకిస్తూ నిరసన తెలుపుతున్నామన్నారు. మున్సిపల్ చేయడం వల్ల కలిగే నష్టాలను ఈరోజు నుండి భారతీయ జనతా పార్టీ కార్యకర్త_లందరం ఇంటింటికి వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఇకనైనా మున్సిపల్ చేసే ఆలోచనను విరమించుకోకుంటే అవసరం అయితే ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ చేస్తే మూడు గ్రామాల ప్రజలు ఉపాధిహామీ పథకానికి దూరమవుతారని, ట్యాక్స్‌లు పెరిగి ఇబ్బందులు పడతారని కొందరి రాజకీయ స్వార్థం కోసం మూడు గ్రామాల ప్రజల భవిష్యత్తును ఇరకాటంలో పెట్టవద్దని మున్సిపల్ చేసే ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని లేనిపక్షంలో మండల కేంద్రంలో మూడు గ్రామాల ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు జనార్దన్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కేసుగాని తిరుపతి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు మల్లేశం, బిజెపి మండల ఉపాధ్యక్షులు ఆది శేఖర్, కళ్యాణ్, కిట్టు, శ్రీనివాస్, మహేష్, కొడుముంజ శ్రీను, రాజాగౌడ్, కొమురయ్య, పోశయ్య, బీజేవైఎం కార్యకర్తలతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఎల్లంపల్లి కాలువపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

రుద్రంగి, ప్రభాతవార్త

రుద్రంగి మండలంలో దాదాపు 300 ఎకరాల పొలాలకు వెళ్లడానికి దారిలేకుండా రైతులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఎల్లంపల్లి కాలువపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తర్రె మనోహర్, డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి డిమాండ్ చేశారు. ఆదివారం రుద్రంగిలో ఎల్లంపల్లి కాలువ నిర్మాణంతో ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తాత్కాలికంగా అధికారులు పార్టీ నాయకులు కలిసి ఎన్నికలో కోసం కాలువ నిర్మాణం చేశారని, నేడు రైతుల పొలాలు నీట మునిగినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. వెంటనే రైతులు పడుతున్న ఇబ్బందులు గుర్తించి కాలువపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని లేనియెడల రైతులే కాలువను పూడ్చివేసి దారి ఏర్పాటు చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగు లచ్చిరెడ్డి, మాడిశెట్టి అభిలాష్, స్థానిక రైతులు రవి, మల్లేశం, చేపూరి గంగాధర్, మల్యాల రాజయ్య, పెద్ద నర్సయ్య, రాజేశ్వరి, గంగాభవాని, 50 మంది రైతులు పాల్గొన్నారు.



## రోడ్డుపై వరినాట్లు వేసి బీఎస్పీ వినూత్న నిరసన

రుద్రంగి, ప్రభాతవార్త :

ఇటీవల భారీ వర్షాలకు రుద్రంగి మండల కేంద్రంలో అస్తవ్యస్తమైన వేములవాడ-కోరుట్ల ప్రధాన రహదారిపై బహుజన సమాజ్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కాదాసు మహేందర్ ఆధ్వర్యంలో వరినాట్లు వేసి ఆదివారం వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్‌బాబు రుద్రంగి మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని దత్తత తీసుకొని గ్రామంలోని సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం సరైంది కాదన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి అంబేద్కర్ విగ్రహం నుండి ఇందిరా చౌక్ వరకు రోడ్డు వెడల్పు మరియు సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టి నాణ్యత లోపంతో పూర్తి చేశారని అకారణంగా ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు మొత్తం ధ్వంసమై రోడ్డుపై గుంతలు ఏర్పడి గుంతలో వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణీకులకు ప్రమాదకరంగా మారిందన్నారు. వెంటనే ఎమ్మెల్యే రమేష్‌బాబు స్పందించి రోడ్డును నాణ్యతతో మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దర్శనం గంగాధర్, వేములవాడ నియోజకవరగ కోశాధికారి దయ్యాల ఉదయ్, మండల ప్రధాన కార్యదర్శి దేశవేణి భూమేష్, నాయకులు పూదూరి సత్యనారాయణ, మల్యాల మహేందర్ పాల్గొన్నారు.



## జాతీయ చేనేత దినోత్సవం రోజున జననేతకు నేతన్నల పాలాభిషేకం

ముస్తాబాద్, ప్రభాతవార్త :

చేనేత కార్మికులకు కేసీఆర్ ప్రభుత్వం నేతన్నకు భీమా పథకం కల్పిస్తామన్న ప్రకటనతో మండల కేంద్రంలో చేనేతల ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత మరమగ్గాల రంగాల స్థితిగతులు, తెలిసినవాడిగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేనేత మరమగ్గాల కార్మికుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార ్యక్రమాలను రూపకల్పన చేశారని ఇప్పటికే ఆసరా ఫించన్ల ద్వారా చేనేత మరమగ్గాల కార్మికులకు 2016 రూపాయల ఫించన్ సౌకర్యాన్ని కల్పిస్తున్నారని అదేవిధంగా ఈరోజు నేతన్న భీమా పథకాన్ని ప్రవేశపెట్టి దురదృష్టవశాత్తూ సాధారణ లేదా ప్రమాదవశాత్తూ నేత కార్మికులు మరణించినట్లయితే ఆ కార్మిక కుటుంబానికి ఐదు లక్షల రూపాయలను భీమా రూపకంగా ఇప్పించి ఆ కుటుంబాన్ని ఆదుకునేలా చేనేత, మరమగ్గాల కార్మికులకు ప్రభుత్వంపరంగా భరోసా కల్పించేలా పథకం రూపకల్పన చేశారని అన్నారు. దైవ క్షేత్రాల పర్యటనలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు గూడూరి భరత్ నేత చేనేత భీమా పథకం గూర్చి పాత్రికేయులతో చరవాణిలో మాట్లాడుతూ నేతన్నల, మరమగ్గాల కార్మిక కుటుంబాలను ఆదుకోవడానికి ఈ భీమాకు రూపకల ్పన చేసినందుకు కేసీఆర్, కేటీఆర్‌లకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాజేందర్, తడుక బాలకిషన్, తడుక ప్రభాకర్, బిట్ల దేవానందం, చిలువేరి ప్రశాంత్, చేనేత , మరమగ్గాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ చైర్మన్ నూతన గృహ ప్రవేశానికి హాజరైన ఎంపీపీ జనగామ శరత్‌రావు

ముస్తాబాద్, ప్రభాతవార్త :

ముస్తాబాద్ మండల ఎంపీపీ జనగామ శరత్‌రావు ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్‌గౌడ్ రేణుక



దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎల్లారెడ్డిపేట జడ్పీటీసీ లక్ష్మణరావుతో కలిసి హాజరై ఆతిథ్యం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు వరుస కృష్ణహరి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండాపురం బాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొండ ఆంజనేయులుగౌడ్, వెంకటగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారందరికీ కొండ రమేష్‌గౌడ్ రేణుక దంపతులు ధన్యవాదాలు తెలిపారు.

## స్వరాష్ట్రంలో పేదల చెంతకే వైద్య కళాశాల

**- బొంపెల్లి సురేందర్‌రావు**

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో బొంపెల్లి సురేందర్‌రావు ఆధ్వర్యంలో తెలంగాణ



తల్లి విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాకు వైద్య కళాశాలను కేటిఆర్ కృషితో కేసీఆర్ మంజూరు చేయడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని, పేద ప్రజల చెంతకు వైద్యకళాశాల స్వరాష్ట్రం వల్లే సిద్ధించిందని, అందుకే కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి టపాసులు పేల్చి సంబరాలు జరిపామన్నారు. ఈ ప్రాంత ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అండగా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ శీలం జనాభాయి, పలువురు ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రచయితల సంఘం మండల కన్వీనర్‌గా అల్లె శంకర్

రుద్రంగి, ప్రభాతవార్త :

రుద్రంగి మండల రచయితల సంఘం కన్వీనర్‌గా అల్లె శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రచయితల సంఘం మండలాల కమిటీ ఎన్నికల్లో భాగంగా రుద్రంగిలో ఆదివారం మండల కమిటీ ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఎలగొండ రవి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాసరవేణి పర్శరాములు, ఉపాధ్యక్షుడు బూర దేవానందం ఆధ్వర్యంలో మండల కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కోకన్వీనర్లుగా అంబటి శంకర్, ఎలిగేటి కిరణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా ధర్మపురి కరుణాకర్, తోకల నరేందర్, గుగులోతు మధు, తోకల నరేష్, డి.ప్రవీణ్ ఎన్నిక కాగా ఎన్నికల అధికారిగా డాక్టర్ వాసరవేణి పర్శరాములు వ్యవహరించారు. ఎన్నికైన ప్రతినిధులు బాధ్యతలు నిర్వహిస్తామని తెలిపారు.



ఆదిలాబాద్ వార్త

## యూనివర్సిటీల సందర్శనలో

# ఎలాంటి రాజకీయ కోణం లేదు

* విద్యార్థుల నుంచి వస్తున్న ఫిర్యాదుల్లో భాగంగా యూనివర్సిటి సందర్శన
* తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్

ప్రభాతవార్త బ్యూరో, ఉమ్మడి ఆదిలాబాద్

నిర్మల్ జిల్లాలోని బాసర ట్రిపుల్ ఐటిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇటీవల బాసర ట్రిపుల్ఐటి విద్యార్థులు రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌కు విన్నవించడంతో బాసర పర్యటనలో భాగంగా శనివారం రాత్రి రైలులో బయల్దేరి ఆదివారం ఉదయం బాసరకు గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ చేరుకున్నారు. మొదట అమ్మవారిని దర్శనం చేసుకోవడానికి వెళ్లగా బాసర ఆలయ నిర్వాహకులు గవర్నర్‌కు మర్యాదపూర్వకంగా పూర్ణకుంభవంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను గవర్నర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పోలీసులు మీడియాపై ఆంక్షలు విధించడం పట్ల ఆమె పోలీసు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి పని వారిని చేసుకోనివ్వాలని పోలీసులను ఆదేశించారు. అక్కడి నుండి నేరుగా ట్రిపుల్ ఐటి కళాశాలకు వెళ్లారు అక్కడ ప్రధాన గేటు వద్ద బాసర ట్రిపుల్ ఇంచార్జి వైస్ చాన్సిలర్ వెంకటరమణ, డైరెక్టర్ సతీష్‌కుమార్‌లు గవర్నర్‌కు స్వాగతం పలికి కళాశాలలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కళాశాలలో కాలి నడకన అన్ని ప్రదేశాలలో సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



ట్రిపుల్ ఐటిలో విద్యార్థులు, అధ్యాపకులతో గవర్నర్ సమావేశం





### అమ్మలా... విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చా..

ఒక అమ్మలా ట్రిపుల్ఐటి విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు బాసరకు వచ్చానని తెలంగాణ గవర్నర్ తమిళసై చెప్పారు. గత కొన్ని రోజులుగా బాసర ట్రిపుల్ ఐటిలో విద్యార్థులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో గవర్నర్ పర్యటించడం జరిగింది. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరిస్తానని గవర్నర్ వెల్లడించారు.





## బుద్ధుడు చూపిన మార్గంలో పయనిద్దాం

* బీఎస్ఐ రాష్ట్ర నాయకులు నారాయణ వాగ్మరే

ముధోల్, ప్రభాతవార్త

ప్రపంచానికి శాంతి అహింసను బోధించిన బుద్ధుడు చూపిన మార్గంలో పయనిద్దామని భారతీయ బౌద్ధ మహాసభ సంస్కార్ విభాగం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వాగ్మరే నారాయణ అన్నారు. ఆదివారం తనూర్ మండలంలోని కొలుర్ గ్రామంలో భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో నిర్వమించిన వర్షావాస్ కార్యక్రమంలో బౌద్ధుల పండుగలు ఉత్సవాలు అనే అంశంపై మాట్లాడారు. సమాజంలో ప్రతీ ఒక్కరు పంచశీలాను పాటించాలని సూచించారు. సమాజంలో ప్రజ్ఞ, మైత్రి, కరుణ, ముదితా, ఉపేక్ష అనే భావాలను పెంపొందించేందుకు కృషిచేయాలన్నారు. యువకులు మద్ధ పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఐ రాష్ట్ర సంరక్షణ విభాగ్ ఇంచార్జి వాగ్మరే కెర్బా, జిల్లా నాయకులు పండిత్ వాగ్మరే, శంకర్ కాలేవార్, తానూర్ మండల అధ్యక్షుడు బాపురావు వాగ్మరే, మండల సమన్వయ కర్త జైభీం, కుభీర్ మండల అధ్యక్షుడు రాహుల్ ఏడ్కె, ముధోల్ మండల అధ్యక్షుడు గంగాధర్ శృంగారే, ఉపాసకులు, ఉపాసికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌లోని జూబ్లీ మార్కెట్‌లో ఆదివారం చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలను ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ , జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి, అదనపు కలెక్టర్‌లు రాజేశం, చాహత్‌బాజ్‌పాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. అనంతరం చేనేత కార్మికులను సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూచేనేత కార్మికులకు ఉపాధి కల్పించడం కోసం ఆ వస్త్రాలను ప్రోత్సహించడం ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి 40శాతం చేనేత మిత్ర రూపంలో నూలు సబ్సిడి పథకం అమలు చేస్తుందని జీవన జ్యోతి భీమా యోజన పతకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ సోమవారం కలెక్టరేట్‌కు వచ్చే అధికారులు తప్పనిసరిగా చేనేత దుస్తులు ధరించాలని ఆదేశించారు. మంచిర్యాల జిల్లా కుశ్నపల్లికి చెందిన లక్కి శంకరయ్య ఆద్వర్యంలో నేచిన చీరలు జిల్లా కలెక్టర్, జడ్పి చైర్‌పర్సన్, అదనపు కలెక్టర్లు కొనుగోలు చేశారు. అనంతరం పది మంది చేనేత కార్మికులను శాలువాతోసన్మానించారు. చేనేత సహకారం సంఘం లిమిటెడ్ కాగజ్‌నగర్ కార్యదర్శి నల్ల కనకయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులకు సబ్సిడిపై ముద్ర లోన్‌లు అందించాలన్నారు. కాగజ్‌నగర్ కోసినిలో చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థలంలో వారికి షెడ్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని, చేనేత బంధు పథకం ప్రవేశపెట్టాలని, షెడ్‌లూమ్స్ మంజూరు చేయాలని చేనేత ఉత్పత్తులపై జీఎస్‌టి తొలగించాలని, టెస్కో ద్వారా రంగు రసాయన దారుల వేతనాలు నేత కూలీలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అరిగెల మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, వివిధ శాఖ జిల్లా స్థాయి అధికారులు, రబ్బాని, రమేష్, ప్రభాకర్‌రెడ్డి, సజీవన్, చేనేత సహకార సంఘం కాగజ్‌నగర్ కోశాధికారి సరస్వతి, డైరెక్టర్ మహేశ్వరి, అధికారులు రామకృష్ణ, పాల్గొన్నారు.



చేనేత కార్మికులను సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్



ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా కలెక్టర్

# ఆదివాసీ సాంప్రదాయం భావితరాలకు అందించడమే లక్ష్యం



గుస్సాడి నృత్యాలను ప్రారంభిస్తున్న పద్మశ్రీ కనక రాజు, ఐటిడిఏ చైర్మన్ లక్కెరావు

**జైనూర్,ప్రభాతవార్త**

ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయం బాధితరాలకు అందించడమే లక్ష్యమని పద్మశ్రీ కనక రాజు, ఐటిడిఏ చైర్మన్ లక్కెరావులు అన్నారు. ఆదివారం సిర్పూర్ యు మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమొన్నత పాఠశాల , కొహినూర్, మహాగాం, పంగిడి లింగాపూర్ మండలంలోని కంచన్‌పల్లి, జైనూర్ మండలంలోని పొచ్చంలొద్ది, పానపటూర్ ఆశ్రమాల్లో నిర్వహిస్తున్న గుస్సాడి శిక్షణ తరగతులను ప్రారంభించారు. గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్, ఐటిడిఏ పీవో సహకారంతో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాఠశాలల్లో ఈ గుస్సాడి నృత్యాలు నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుస్సాడి శిక్షణ బృందం మేనేజర్ కనక వెంకటేశ్వర్‌రావు, తదితరులు ఉన్నారు.

# నిర్మల్ వార్త





వనపర్తి రాజేష్ | ఒడ్నాల రాజన్న

## యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకం

**నస్పూర్, ప్రభాతవార్త**

నస్పూర్ మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వనపర్తి రాజేష్, ఓబిసి సెల్ మండల అధ్యక్షడిగా ఒడ్నాల రాజన్నను మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ నియమించారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ఏఐసిసి సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావులకు వనపర్తి రాజేష్, ఒడ్నాల రాజన్నలు కృతజ్ఞతలు తెలిపారు.

# మోడల్ స్కూల్ విద్యార్థి ప్రతిభకు పట్టాభిషేకం

**కెరమెరి,ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారత స్వతంత్ర వజ్రోత్సవాలు నిర్వహిస్తున్ను శుభ సందర్భంగా ఉట్నూర్ సాహితి వేదిక కవుల కవితలతో అజాదికా అమృత్ మహోత్సవ్ పుస్తక సంకలనాన్ని ఆవిష్కరించారు. అందులో భాగంగా కెరమెరికి చెందిన బాలకవి దవలే వివేక్ ఆదివారం ఉట్నూర్‌లో నిర్వహించిన కవి సమ్మేళనంలో పాల్గొని వివేక్ రచించిన కవితను గానం చేసినందుకు గాను ఉట్నూర్ సాయితి వేదిక కవులు ఘనంగా ప్రశంసా పత్రముతో వివేకను సన్మానించారు. మారుమూల గ్రామములో పుట్టి తెలుగు సాహిత్యంలో బాలకవిగా గావించడం గర్వకారమణి తమ భావాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ బంకటలాల్ , మెస్రం మనోహర్ , భీంరావు, తదితరులు ఈ అజాదికా అమృత్ మహోత్సవ్ పుస్తకాన్ని విజయవంతం చేశారు.





## ఏఐటియూసి జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

- ఏఐటియూసి జిల్లా కార్యదర్శి మేకల దాసు

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

ఏఐటియూసి జల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐటియూసి జల్లా కార్యదర్శి మేకల దాసు, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 11న బెల్లంపల్లిలో జరగనున్న ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఏఐటియూసి జిల్లా మహాసభలను విజవయంతం చేయాలని, ఈ జిల్లా సంఘటిత, అసంఘటి కార్మికులను కోరారు. సక్సస్‌ఫుల్ ప్రధాని మోడీ ఎలా అవుతాడు? సర్ధార్ వల్లభాయ్ పటేల్ స్టాచ్‌కు 3వేల కోట్లు ఖర్చు చేసినందుకా, ఆధాని, అంబానికి 5 లక్షల 50 వేల కోట్లు రుణ మాఫీ చేసినందుకా, బిజెపి ఆఫీస్‌కు 350 కోట్లు ఇచ్చినందుకా, మోడీ సెక్యూరిటికి రోజుకు 1 కోటి రూపాయలు ఖర్చు చేసినందుకా, మోడీ విదేశీ పర్యటనలకు 25 వేల కోట్లు ఖర్చు చేసినందుకా ఇట్లా ఎన్నో దుబారా ఖర్చులు చేసుకుంటూ నిరుద్యోగం విలయతాండం చేస్తుంటే దేశంలో సక్సెస్ ప్రధాని అని మోడీ ఎట్లా చెప్పుకుంటావ్ అన్ని ప్రశ్నించారు.

## జైనూర్‌లో జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి తరలిరావాలి

**జైనూర్,ప్రభాతవార్త**



ఈనెల 9న జరుగనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి జైనూర్, సిర్పూర్ యు, లింగాపూర్ మండలాల నుండి భారీ ఎత్తున ఆదివాసులు జైనూర్ తలి రావాలని ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమ నిర్వహణ కమిటి సభ్యుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని కాశిపటేల్‌గూడాలో ఉన్న ఆదివాసి భవనంలో సభ నిర్వహణకు స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసులు ప్రతిగ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాలు ఆవిష్కరించాలన్నారు. అనంతరం జైనూర్‌లో నిర్వహించే సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో కమిటి సభ్యులు మెస్రం మొతిరాం, ఉర్వేత మొహన్, జాలింషావు, శేషు, జంగు, వామన్, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# హాలో మాల ఛలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలో నియోజవర్గ అధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్ అధ్యక్షతన ఈనెల 10వ తేదీన ఢీల్లీ జంతర్ మంతర్‌లో నిర్వహించనున్న హలో మాల ఛలో ఢిల్లో కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం రోజున జరిగింది. తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి పాల్గొని మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో దళితుల మీద ప్రేమ ఉంటే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేయాలని, భారతదేశానికి దళితున్ని ప్రధాన మంత్రి చేయానలి, దేశంలో ఎస్సీలకు 15 శాతం ఉన్న రిజర్వేషన్‌ను 22 శాతానికి పెంచాలని, ప్రతి ఇంటికి దళిత బంధు చేరేలా చూడాలని అంతేగానీ దళితులకు ప్రతి ఇంటికి ఉద్యోగం వచ్చేలా చూడాలని, అంతేగానీ అన్నదమ్ముల్లా కలిసి ఉండే మాల, మాదిగల మధ్య చిచ్చులు పెడుతూ రాజకీయ నాయకులు జోష్యం చూస్తున్నారని అన్నారు. తెలంగాణలో మాలలు 30 లక్షలకు పైగా ఉన్నారని, రాజకీయ నాయకుల పద్ధతి ఎస్సీ వర్గీకరణపైన మాట్లాడుతున్న ప్రతి ప్రకటనను రోజురోజు గమనిస్తున్నారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు ఏ పార్టీ మద్దతు ఇచ్చినా ఆ పార్టీకి మాలలు వ్యతిరేకంగా పని చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమురం భీం జిల్లా అధ్యక్షుడు దొంద్ర శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాల దాసరి జయ తదితరులు పాల్గొన్నారు.



## వీఆర్‌ఏల భిక్షాటన

**లక్ష్మణచందా,ప్రభాతవార్త**

మండలంలోని వీఆర్‌ఏలు భీక్షాటన చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు అమలు చేయాలని కోరుతూ గత కొద్ది రోజులుగా వీఆర్‌ఏలు చేస్తున్న సమ్మె ఆదివారంతో 13వ రోజు చేరింది. దీంతో ఆదివారం మండలంలోని వీఆర్‌ఏలు వినూత్నంగా షాపులలో భీక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

# నిబంధనలకు తిలోదకాలు...

- ఇష్టారాజ్యంగా అనుమతి లేని పెద్ద వాహనాల రాకపోకలు
- గుంతల మయంగా మారుతున్న ఆసిఫాబాద్ రోడ్డు
- తరచుగా రాకపోకలకు తీవ్ర అంతరాయాలు
- ప్రేక్షక పాత్ర పోషిస్తున్న రోడ్డు రవాణా శాఖ అధికారులు







జైనూర్,ప్రభాతవార్త

రోడ్డు రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా ఉట్నూర్ ఎక్స్‌రోడ్ నుండి ఆసిఫాబాద్ ప్రధాన రోడ్డు గుంతల మయంగా మారుతుంది. అనుమతి లేని పెద్ద వాహనాల రాకపోకలతో రోడ్డు గుంతల మయంగా మారుతుంది. రోడ్డు రవాణా శాఖ అధికారులు మాత్రం ఈ విషయంలో ప్రేక్షక పాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉట్నూర్ ఎక్స్‌రోడ్ నుండి ఆసిఫాబాద్ వరకు ఉన్న రోడ్డుపై అనుమతి లేని పెద్ద వాహనాలు రాత్రి పగలు ఇష్టారాజ్యంగ నడుస్తున్నాయి. దీని కారణంగా ప్రదాన రోడ్డు పెద్ద మొత్తంలో గుంతల మయంగా మారి ప్రమాదకర పరిస్థితిలో ఉంది. ఈ గుంతల వల్ల ఇప్పటికే పదుల సంఖ్యలో ద్విచక్ర వాహనదారుల రోడ్డు ప్రమాదాలు జరగగా కొన్ని సంఘటనలో ద్విచక్ర వాహన చోదకుడు మృత్యువాత పడిన సంఘటనలు కూడా లేకపోపలేదు. అంతే కాకుండా జైనూర్, కెరమెరి మండలాల మధ్య ఉన్న కెరమెరి ఘాట్ ప్రాంతంలో సింగిల్ రోడ్డు ఉంది. పెద్ద పెద్ద లారీలు తరచుగా ఈ రోడ్డు ద్వారా ప్రయాణిస్తుండటంతో ఘాట్లో ఎరికి గంటలకు రాకపోకలు తరచుగా స్తంభించిపోయి నివారించాల్సిన రోడ్డు రవాణాశాఖ అధికారులు పట్టిటంచుకోకపోవడంతో ఈ సమస్యలు తలెత్తుత్తున్నాయని తెలుస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పెద్ద వాహానాల రాకపోకలను నిలిపివేఆయలని స్థానికులు కోరుతున్నారు.

---

# రైతులను ఆదుకునే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి
- ఆర్డివో హామితో అమరణ దీక్ష విరమణ
- అర్ధరాత్రి అరెస్టు చేసి కెరమెరి పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

కెరమెరి,ప్రభాతవార్త

రైతులను ఆదుకునే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ నుండి ఆరోపించారు. కెరమెరి పోలీస్‌స్టేషన్‌లో పీసీసి జిల్లా అద్యక్షుడు విశ్వ ప్రసాద్‌తో కలిసి మూడో రోజు ఆదివారం ఆమరణ దీక్ష కొనసాగిస్తు కాంగ్రెస్ నాయకులను ఆర్డీవో దత్తు కలిసి రైతులకు నష్టపరిహారం ఇచ్చే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తానని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు. దీక్ష విరమణ తాత్కాలిక విరామం మాత్రమేనని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను ఆదుకునే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని గత ఎనిమిది సంవత్సరాల్లో జరిగిన నష్టానికి సంబంధించి ప్రతీ సంవత్సరం కేవలం సర్వే వరకు మాత్రమే ప్రభుత్వం పరిమితం అవుతుందని ఏ ఒక్క రైతు కూడా నష్టపరిహారం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుత సంవత్సరం వందలాది ఎకరాల పంట పనికిరాకుడా పోయిందని, రైతులు ఆత్మహత్య చేసుకోవడం మినహా గత్యంతరం లేదన్నారు. తీవ్ర వర్షంతో అనేక ఎకరాల్లో పంట కొట్టుకుపోయిందని, వ్యవసాయ భూముల్లో ఇసుకు మేటలు వేసి భవిష్యత్‌లో వ్యవసాయానికి పనికి రాకుండా పోయారన్నారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే వెంటనే సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్‌చేశారు. వర్షాలకు మరణించిన కుటుంబాలకు రూ. 10లక్షల నష్టపరిహారం చెల్లించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు అండి పోరాటం చేస్తుందని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఉమ్మడి జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోయారని, స్థానిక అధికార పార్టీ నాయకులు రైతులను ఆదుకోవడంలో విఫలం అయ్యారని ఆయన అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పెద్ద మొత్తంలో కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించి కేసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గణేష్‌రాథోడ్, అనార్‌పల్లి సర్పంచ్ రాథోడ్ శేషారావు, సీనియర్ నాయకులు అనిల్‌గౌడ్, దండుగుల ఎల్లప్ప, చరణ్, వసంత్‌రావు, ఓయూ జేఏసి నాయకులు అనిల్‌కుమార్, రాథోడ్ సుదర్శన్, శంకర్ నాయక్, ఆత్రం కుసుంరావు, మర్సకోల సరస్వతి, ఎన్ఎస్‌డబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆసీఫ్ అలీ, కిరణ్‌కుమార్ యాదవ్, నితిన్, శాంతారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



---

# ఉపాధ్యాయుడికి సన్మానం

కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని ఎంపిపిఎస్ చింతగూడ పాఠశాల ఉపాధ్యాయుడు తలండి లక్ష్మణ్‌ను ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మినారాయణతో కలిసి ఉపాధ్యాయుడు తలండి లక్ష్మణ్ పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి తొలిమెట్టు శిక్షణ కార్యక్రమం చివరి రోజున ఆయనను ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తన సేవలను గురించి సన్మానించిన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయుడు తలండి లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు యూఎన్ చారి, ఆనంద్‌రావు, శ్రీనివాస్, గంగాధర్‌రెడ్డి, పుల్లూరి బాబు, మంచేర్యాల రమేష్, కుమ్ర శ్రీనివాస్, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చేనేత రంగాన్ని రక్షించుకోవాలి

### -చేనేతరంగ అభివృద్ధి కోసం మోడి ప్రభుత్వం ఎనలేని కృషి
### - బిజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:

చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించి, చేనేత రంగాన్ని రక్షించుకోవాలని బిజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గోని మాట్లాడారు. భారత స్వతంత్ర ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సముపార్జనకు ఒక సాదనంగా నిలిచిందని అన్నారు. చేనేత రంగం అని చేనేత రంగ



పరిరక్షణ కోసం కృషి చేస్తూ నేతన్నలకు అండగా నిలవల్సిన అవసరం సమాజంపై ఉందని అన్నారు. కేంద్రంలోనిబిజేపి నరేంద్రమోడి ప్రభుత్వం చేనేత రంగ పరిరక్షణ కోసం 2015లో ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రకటించారని నేతన్నల అభివృద్ధి కోసంఅనేక సంస్కరణలు చేపట్టి చేనేత రంగాన్ని ఆదుకోవడానికి మోడి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపిచొప్పదండి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, రూరల్ అధ్యక్షులు మవురం సుదర్శన్‌రెడ్డి, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, భూపాలపట్నం ఉపసర్పంచ్ బైరగోని కిట్టు గౌడ్, బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాజన్నల రాజు, బిజెవైఎం జిల్లా కార్యదర్శి మాచర్ల శశికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేష్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యాక్షులు దండె రమాదేవి, పట్టణ ప్రదాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ, నాయకులు సింగిరెడ్డి భూంరెడ్డి, గొల్లగట్టయ్య, తాడూరి శివకృష్ణ, గుండేటి శివ, జిట్ట కుమార్,పూదరి మధు, మొగిలి మహేష్, వద్లూరి సుధాకర్, రాజన్నల తిరుపతి, శ్రీగాధ సాగర్, కొటగిరి ప్రశాంత్ జాగిరి రాజేందర్ తదితరులు పాల్గోన్నారు.

## సమాజంలో వెలకట్టలేనిది స్నేహం ఒక్కటే

### -జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్‌రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



ఆత్మీయతకు అనుబందానికి ప్రతీకగా నిలిచేది స్నేహం మాత్రమేనని, ఆర్థిక స్థోమత తో పనిలేకుండా జీవితంలోని ఒడిదొడుకులకు ఒకరికొకరు తోడుగానీడగా ఉండేది స్నేహం మాత్రమేనని అందుకే సమాజంలోని స్నేహానికి వెలకట్టలేమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డిఅన్నారు. స్నేహితులంతా వారి ఆత్మీయతను పంచుకోవడం గర్వ కరణమని అన్నారు. ఈ మేరకు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం చొప్పదండి నియోజక వర్గ కేంద్రంలో మిత్ర బృందం నిర్వహించిన స్నేహితుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గోని మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లనుపంచారు. ఒకరికొకరు ఆత్మీయతను పంచుకున్నారు. ఈ సందర్భంగాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తల్లి తండ్రితర్వాత అత్యంత అత్మభిమానం పంచుకునేది స్నేహితుడు మాత్రమేనని స్నేహంలో కల్మషం ఉండకూడదని అలాగే ఈర్ష్య ద్వేషాలు ఉన్న స్నేహం స్నేహమే కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్మశ్రీనివాస్ రెడ్డి, గడ్డం చుక్కారెడ్డి,మాచర్ల వినయ్‌కుమార్, గన్ను శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు కొత్తూరి మహేష్, నలుమాచు రామకృష్ణ, మహేశునిమల్లేశం, కొత్తూరి నరేష్, ఎండి అజ్జు,లోక రాజేశ్వర్ రెడ్డి, గుడిపాటి వెంకటరమణారెడ్డి, బత్తిని సంపత్, మరం యువరాజ్, మావురం మహేష్, చోటు ,శ్రీదర్, స్వామిరెడ్డి, గట్టు తదితరులు పాల్గోన్నారు.

## వీఆర్‌ఏల సమ్మెకు మాల మహానాడు సంఘీభావం

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



గత 14 రోజులుగా వీఆర్‌ఏలు చేస్తున్న సమ్మెకు రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుల పిలుపు మేరకు ఇల్లందకుంట మండల మాల మహానాడు సంఘం సభ్యులు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాదాసు మొగిళి మాట్లాడుతూ గతంలో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలైన వీ పేస్కేల్ జీవో, అర్హులైన వీఆర్‌ఏలకు ప్రమోషన్లు, 55 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏల వారసులకు కారుణ్య నియామకాలను చేపట్టాలని వాటి అమలుకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలని రాష్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా నాయకులు కనుమల్ల రామకృష్ణ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వీఆర్‌ఏలు ప్రభుత్వానికి అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తారని, వారి సేవలు ప్రభుత్వానికి చాలా అవసరమని, కాని కేవలం రూ. 10,500 గౌరవ వేతనంతో జీవనాన్ని కొనసాగించడం మన బంగారు తెలంగాణాలో అత్యంత దురదృష్టకరమని ఇకనైనా తెలంగాణా ప్రభుత్వం వారి సేవలను గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ బాధలను అర్థం చేసుకొని మద్దతు పలకడం పట్ల మండల వీఆర్‌ఏ జేఏసి కోచైర్మన్ పంజాల జనార్ధన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల ప్రధాన కార్యదర్శి బైరుమల్ల సంపత్, కోశాధికారి దర్గుల మధుకర్, కోడం పోచమ్మ, ఇతర వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

## పొన్నం పాదయాత్ర పోస్టర్ విడుదల

భీమదేవరపల్లి ప్రభాతవార్త ఆగష్టు 07:



కరీంనగర్ నియోజకవర్గం మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ సాదయాత్ర పోస్టర్‌ను మండల కాంగ్రెసన నాయకులు ఆదివారం ప్రకాశ్ మాట్లాడుతూ ఈ నెల 9నుండి 18వరకు నియోజక వర్గ పరిదిలో పొన్నం ప్రభాకరన పాదయాత్ర ఉంటుందని ఈ పాదయాద్రకు జిల్లా నుండి కార్యకర్తలు, నాయకలు ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొరి విజయవంతం చేయాలని విజ్టప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యాక్షులు ఒద్దుల సంపత్, బిసి సెల్ నాయకులు పొన్నాల మురలి. కిసాన్ సెల్ నాయకులు ఒల్లాల రమేశ, నేతల మోహన్, తాల్లపెల్లి సదానందం, మాట్ల మొగిలి, తాల్లపెల్లి కిరణ్, గొల్లపెల్లి రవిందర్, రమేశ్ నాయక్, మోసాని శంకర్, దాసరి లక్ష్మీపతి, పోచంపల్లి రాజిరెడ్డి, గట్ల ప్రభాకర్, రమణారెడ్డి, దేవరాజ్, శ్రీకాంత్ తదితరులు ల్గొన్నారు.

## ఘనంగా చేనేత కార్మికుల దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



చేనేత దినోత్సవం సందర్భంగా ఆర్నకొండ లోని పద్మశాలి సంఘం ఆద్వర్యంలో చేనేత కార్మికులకు, పవర్‌లూమ్ కార్మికులకు సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో సంఘం అద్యక్షులు మచ్చ రమేష్, చిందం లక్ష్మినారాయణ, ఎనగందుల రాజేశం, దూస మురళి, దూస రవిందర్, బీమనాథుని చంద్రయ్య, దూస చిరంజీవి, సాదుల కనుకయ్య, ఎనగందుల లక్ష్మి నారాయణ, ఎనగందుల వెంకటేశం, దూస లక్ష్మణ్, మచ్చ సత్యనారాయణ, దూస శంకర్, దూస శ్రీనివాస్, ఎనగందుల అంజయ్య, ఎనగందుల మీనయ్య, తదితరులు పాల్గోన్నారు.

## కుల వృత్తుల అభివృద్ధికి సీఎం కేసిఆర్ కృషి

### ప్రభుత్వం చేనేత పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహం

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్తః



రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కుల వృత్తుల అభివృద్ధి ఎంతో కృషి చేస్తున్నాడని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నాడు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని చేనేత సహకార సంఘంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మార్కెండేయ చిత్ర పటానికి పూలమాల వేసి . జ్యోగి ప్రజ్వలన చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్. జగిత్యాల, కోరుట్ల, చొప్పదండి ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, విద్యాసాగర్‌రావు, రవి శంకర్, జడ్పిచైర్మన్ దావ వసంత పాల్గొని చేనేత కార్మికును సన్మానించారు. అనంతరం మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత కులస్తులకు పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహిస్తుదని అన్నారు. చేనేత కులస్తులు మృతి చెందితే ప్రభుత్వం 5 లక్షల పరిహారం అందజేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ రవి, జిల్లా, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీను, గౌరీ శ్రీనివాస్, జిల్లా ఎస్సి కార్పోరేషన్ ఈడి లక్ష్మి నారాయణ, పద్మశాలి సంఘ సభ్యులు తదితరుల పాల్గొన్నారు.

## ఘనంగా చేనేత దినోత్సవం వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని పట్టణ అద్యక్షులు దండె రాజయ్య ఆద్వర్యంలో చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అద్యక్షులు దండె రాజయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులకు చేనేత బీమా ప్రకటించిన ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, వార్డు సభ్యులు మహేశునిమల్లేశం, దండె క్రిష్ణ, ఎన్నం మునిందర్, ఎలిగేటి తిరుపతి, దండె లింగన్న, దూస రాము, దూస లక్ష్మినర్సయ్య, మారంపల్లి నాగభూషణం, మంచికట్ల విఠల్, చేనేత కార్మికులు తదితరులు పాల్గోన్నారు.

## టీఆర్ఎస్ అంటే తెలంగాణ రాబర్ పార్టీ

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 7, ప్రభాతవార్త:

బండి సంజయ్ ప్రారంభించిన మూడవ విడత ప్రజాసంగ్రామ యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం డివిజన్‌కేంద్రంలోని జయగార్డెన్‌లో బీజేపీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి మాజీమంత్రి రవీంద్రనాయక్, జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. టీఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ తెలుసుకోవడంతోపాటు కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడడానికి ఈ ప్రజాసంగ్రామ యాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు తాయిళాలిచ్చిన కేసీఆర్ 25లక్షల కోట్లు దుర్వినియోగం చేయడం జరిగిందని ఆరోపించారు. కేసీఆర్ మాట్లాడేవన్ని అబద్దాలేనని ప్రధాని మోడీ తన మిత్రుడని చెప్పడం హాస్యాస్పదమన్నారు. తానే ఇంజనీరై కాళేశ్వరం ప్రాజెక్టు కట్టించి కొన్ని కోట్ల రూపాయలు దోచుకున్నాడని మండిపడ్డారు. అవినీతి పరుడైన కేసీఆర్ నీతి అయోగ్ గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. 7200కోట్లు ట్రైబల్ సబ్‌ప్లాన్ నిధులను దారిమల్లించడమే కాకుండా కేంద్రం గిరిజన యూనివర్సిటీకి ఇవ్వడానికి సిద్ధంగా ఉందని అందుకు కేసీఆర్ అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించారు. రాష్ట్ర నాయకులు, జిల్లా యాత్ర సహాప్రముఖ్ మాదాసు వెంకటేశ్, బొజ్జపల్లి సుభాష్, యాత్రనియోజకవర్గ ఇన్‌చార్జి దేశ్‌పాండే శంకర్‌రావు, జిల్లా ఇన్‌చార్జి పానుగంటి పాపారావు, నాగరాజు గట్టుకృష్ణ పాల్గొన్నారు.

# చేనేత రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసిన కలెక్టర్, జడ్పీ చైర్‌పర్సన్
- సిరిసిల్లలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 07, ప్రభాతవార్త :** చేనేత రంగానికి ప్రభుత్వం అధిక ప్రాదాన్యతనిస్తోందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. చేనేత, జౌళి శాఖ ఆద్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలోఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాతబస్టాండ్ కూడలిలో ఉన్న నేతన్న విగ్రహానికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డిలు పూలమాలలు వేశారు. జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చేనేత జౌళి శాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చేనేత కార్మికులను సన్మానించారు. అలాగే చేనేతపై వ్యాస రచన పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేతన్నను గౌరవించడం కోసం ప్రతి ఏటా జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. చేనేత రంగానికి దేశంలో అతి ప్రాచీన చరిత్ర ఉందన్నారు. బారతీయ చేనేత వస్త్రాలకు దేశవిదేశాల్లో ఎంతో పేరు ప్రఖ్యాతులున్నాయన్నారు. జిల్లాలో మంత్రి కెటిఆర్ ప్రత్యేక చొరవతో నేత కార్మికుల కోసం ప్రభుత్వ పరంగా పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. జడ్పీ చైర్‌పర్సన్ అరుణ మాట్లాడుతూ చేనేత కార్మికులందరికి శుభాకాంక్షలు తెలిపారు. చేనేత వృత్తిని కాపాడుకోవాల్సిన



బాద్యత ప్రతి ఒక్కరి ఉందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. నేతన్న భీమా పథకాన్ని ప్రవేశపెట్టినందుకు సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. చేనేత, జౌళి శాఖ ఎడి సాగర్ మాట్లాడుతూ చేనేత వృత్తి దేశానికి గౌరవమన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికులకు అందిస్తున్న ఆయా పథకాల గురించి వివరిస్తూ నేత కార్మికులకు త్రిఫ్ట్ పథకం ద్వారా లబ్ది కలుగుతుందని, కార్మికులకు నూలు రసాయానాలపై 40 శాతం యార్న్ సబ్సిడి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రశాంతంగా ముగిసిన ఎస్సై అభ్యర్థుల ప్రిలిమ్స్ రాత పరీక్ష

మొదటి పేజీ తరువాయి

- 95 శాతం పైగా హాజరైన అభ్యర్థులు - పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

కరీంనగర్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రిలిమినరీ రాత పరీక్ష ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం నిర్వహించిన రాత పరీక్షకు 95 శాతం పైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్ష కొనసాగింది. ప్రిలిమ్స్ రాత పరీక్ష సంధర్భాన్ని పురస్కరించుకుని రామకృష్ణాపూర్ కాలనీలోని వాగేశ్వరి, తిమ్మాపూర్, నుస్తులాపూర్‌లలోని శ్రీచైతన్య, జ్యోతిష్మతి, ఇంజనీరింగ్ కళాశాలలు, కాశ్మీర్‌గడ్డలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాల, మంకమ్మతోటలోని శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాల , బైపాస్ రోడ్డులోని వివేకానంద ఇంజనీరింగ్ కళాశాలలో కేంద్రాలు ఏర్పాటు చేసిన విషయం విధితమే.. 11854 మంది అభ్యర్థులకు గాను 11192 హాజరయ్యారు. 662 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు.

**పటిష్టమైన చర్యలు:** ఎస్ఐ రాత పరీక్షకు సంబంధించి అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. భవిష్యత్తులో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా ఉండేందుకు అభ్యర్థులందరి వేలిముద్రలు తీసుకున్నారు. పరీక్ష రాసేందుకు వచ్చే అభ్యర్థులకు సంబంధించి పోలీసు యంత్రాంగం ప్రత్యేక శ్రద్ద తీసుకుంది. పరీక్ష జరిగిన కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. పరీక్షల సంధర్బంగా ట్రాఫిక్‌నకు ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. పోలీస్ కమిషనర్ సత్యనారాయణ, అడిషనల్ డిసిపిలు శ్రీనివాస్, చంద్రమోహన్‌లు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి



**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** భారత విధ్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆద్వర్యంలో రాష్ట్ర మహాసభలు కరీంనగర్ పట్టణంలో సెప్టెంబర్ 14, 15, 16 తేదీలలో మూడు రోజుల పాటు జరగనున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శనిగరపు రజినీకాంత్ తెలిపారు. మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. రజనీకాంత్ మాట్లాడుతూ అధిక బడ్జెట్ కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ పూజ, జిల్లా సహాయ కార్యదర్శి పొడిశెట్టి అభిలాష్, నగర అధ్యక్ష కార్యదర్శులు తిప్పారపు రోహిత్, కంపెల్లి అరవింద్, నగర ఉపాధ్యక్షుడు రత్నం సురేష్, రాకేశ్, వినయ్, నాయకులు దిలీప్, సందీప్, సతీష్, అరవింద్ తదితరులున్నారు.

# పకడ్బందీగా రామగుండం కమీషనరేట్ పరిధిలో ఎస్ఐ రాత పరీక్షకు ఏర్పాట్లు

- రామగుండం ఇన్‌ఛార్జి పోలీస్ కమీషనర్ వి.సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పకడ్బందీగా రామగుండం కమీషనరేట్ పరిధిలో ఎస్ఐ రాత పరీక్షకు ఏర్పాట్లు చేసినట్లు రామగుండం ఇన్‌ఛార్జి పోలీస్ కమీషనర్ వి.సత్యనారాయణ తెలిపారు. రామగుండం కమీషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన ఎస్ఐ రాత పరీక్ష కేంద్రాలైన గోదావరిఖని కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పెద్దపల్లి డిగ్రీ కళాశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా స్థానిక పోలీసు అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 07 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, 3831 మంది అభ్యర్థులు ఈ ఎస్ఐ పరీక్ష వ్రాస్తున్నారని అన్నారు. అధునాతన టెక్నాలజీ ఉపయోగించి పరీక్షలు నిర్వహిస్తున్నందున పరీక్షల నిర్వహణ పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసాలు చేస్తున్నారని, దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని సూచించారు. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి ఇబ్బందికర సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, పెద్దపల్లి ఎసిపి



సారంగపాణి, స్పెషల్ బ్రాంచి ఎసిపి మోహన్, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ రమేష్‌బాబు, పెద్దపల్లి సిఐ ప్రదీఫ్ కుమార్, సుల్తానాబాద్ సిఐ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, పోలీస్ అధికారులున్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయండి

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్ ముకరంపుర, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటిపై ఈ నెల 13 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఆదివారం కరీంనగర్‌లో బిజెపి పదాధికారుల సమావేశంలో ముఖ్య అతిదిగా మాట్లాడారు. ఆజాది కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పార్టీలు, రాజకీయాలకతీతంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ప్రతి ఒక్కరి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయడానికి తగిన కృషి చేయాలన్నారు. 75 సంవత్సరాల వజ్రోత్సవ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లావ్యాప్తంగా అంగరంగా వైభవంగా నిర్వహించాలన్నారు. బిజెపి శ్రేణులు ప్రతి ఒక్కరూ ప్రధాని మోడీ సూచనకనుగుణంగా తమ డిపి జెండాతో ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు మ్యాకల ప్రభాకర్ యాదవ్, సాయిని మల్లేశం, ఎర్రబెల్లి సంపత్‌రావు, గుర్రాల వెంకట్‌రెడ్విడ, మాడ వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు చేపూరి సత్యం, రంగు భాస్కరాచారి, మంజుల వాణి, అధికారి ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, జానపట్ల స్వామి, గాజె రమేశ్, సుధాకర్ పటేల్, చొప్పరి జయశ్రీ, పుప్పాల రఘు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, ఇంచార్జిలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరినిచ్చిన ఖాది ఉద్యమం

మొదటి పేజీ తరువాయి

- చేనేత కార్మికులకు నేతన్న బీమా పథకం
- జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ - నగరంలో చేనేత దినోత్సవ ర్యాలీ

రైతులకు ఏ విధంగానైతే రైతుబీమాను అందజేయడం జరుగుతుందో చేనేత కార్మికులకు కూడా నేతన్న బీమా పథకాన్ని వర్తింపజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ తెలిపారు. ఆదివారం చేనేత జౌళిశాఖ ఆద్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన 8వ జాతీయ చేనేత దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నేత కార్మికులు 60 సంవత్సరాలు దాటిన వారే ఎక్కువగా ఉన్నందున ఇట్టి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. జాతీయ త్రివర్ణ పతాకంలోనూ మగ్గానికి ఉపసాధనమైన రాట్నాన్ని చిహ్నంగా ప్రతిష్టింప చేశారన్నారు. నేత కార్మికులు ఎంతో శ్రమ ఉంటుందని ఒకే చోట కూర్చొని పనిచేయడం



మామూలు విషయం కాదన్నారు. సాంకేతికత ఎంత పెరిగినప్పటికీ కార్మికుల శ్రమ, విలువ ప్రత్యేకత కలిగి ఉంటుందన్నారు. సృజనాత్మకతతో హ్యాండ్లూమ్ నేసిన చీరలకు ఎంతో విలువ ఉందన్నారు. నగర మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ చేనేత కార్మికుల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు. చేనేత అనేది ఒక గొప్ప కళ అన్నారు. రాబోవు రోజుల్లో ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ మాట్లాడుతూ పేదల బతుకులు బాగు చేసే మహానేత కెసిఆర్ అన్నారు. కుల వృత్తులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని గీతాభవన్ వద్ద జెండా ఊపి చేనేత దినోత్సవ ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ గీతాభవన్ సర్కిల్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు , పలువురు చేనేత కార్మికులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సంధర్బంగా వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన విధ్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. పలువురు నేత కార్మికులను ఈ సంధర్బంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్, చేనేత జౌళిశాక సహాయ సంచాలకులు సంపత్, స్త్రీశిశు సంక్షేమ అధికారి పద్మావతి, పద్మశాలి సంఘ నాయకులు వాసాల శ్రీనివాస్, సత్యనారాయణ, ఉల్లాల కృష్ణ హరి, తవుటు మురళి, గడ్డం వెంకటేశం, చేనేత కార్మికులు, ప్రజాప్రతినిదులు తదితరులున్నారు.